
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 10, నవంబర్ 2024 16 పేజీలు



2లో...

## రైతులంటే రేవంత్ రెడ్డికి

# చిన్న చూపు

**రాహుల్ దమ్ముంటే టీజీ ధాన్యం కళ్ళాల్లో తిరగాలి**

**రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం ఎందుకు కొనుగోలు చేయలే ?**

**ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీలను మరిచారా ..?**

**మూసీ ప్రక్షాళన రూ.లక్ష 50 కోట్లు ఎప్పుడు వస్తాయో తెలియదు**

**ధాన్యం కొనుగోలు చేయకుండా మూసీ ప్రక్షాళన కాలయాపన చేస్తున్న సీఎం**

**ధాన్యం కొనుగోలుకు ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది**

**కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం గౌస్ కొండ, రేవణపల్లి గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సందర్శించారు.

## రహదారులే

# రైతుల కల్లాలు

**నిర్మాణానికి నోచని కల్లాలు**

**రైతులకు తప్పని తిప్పలు**

**ప్రమాదాలు చోటు చేసుకుంటున్న వైనం**

**పథకం నిలిపివేతతో ముందుకు సాగని నిర్మాణం**

ప్రభాతవార్త, సూర్యాపేట :
ప్రతి సంవత్సరం వరి కోతలు ప్రారంభం కాగానే రైతులకు తిప్పలు తప్పడం లేదు. వానాకాలం, యాసంగి సీజన్లో వరి కోతల సమయంలో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది.



2 లో..

## రిజిస్ట్రేషన్ రద్దు సొమ్ము

# ఇప్పట్లో అందేనా?

**తిరిగి చెల్లించాల్సిన సొమ్ము కోట్లలో బకాయిలు**


**రిజిస్ట్రేషన్ రద్దు అయితే సొమ్ము గోవిందా**

**అన్నదాతలకు తప్పని తిప్పలు**

**నాలుగేండ్లు గడుస్తున్నా అందని నయా పైసా**

భువనగిరి, ప్రభాతవార్త :
భూముల రిజిస్ట్రేషన్, సంబంధిత ఇతర లావాదేవీల కోసం రెవెన్యూ (ధరణి) స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో ఫీజులు చెల్లించి వివిధ కారణాలతో ఆ ప్రక్రియ ఆగిపోతే వారు చెల్లించిన సొమ్ము తిరిగి రావడం లేదు. నాలుగేండ్లు గడిచిపోతున్నా అన్నదాతల దరికి చేరాల్సిన రద్దు అయిన రిజిస్ట్రేషన్‌ల సొమ్ము తిరిగి చేరకపోతుండడంతో నిత్యం ప్రభుత్వ కార్యాలయాలల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు.

2 లో..



## తెలుగు రాష్ట్రాల మధ్య

# జల వివాదం



2 లో..

ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 9: తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ జలవివాదం మొదలైంది. వాస్తవంగా సంఘటన శుక్రవారం రోజు మధ్యాహ్నం జరగగా నాగార్జున సాగర్ డ్యాం అధికారులు ఇది సున్నితమైన విషయంగా భావించి ఉన్నతాధికారులకు ఇచ్చిన సమాచారాన్ని బయటికి రాకుండా జాగ్రత్త పడ్డారు. ఆలస్యంగా అందిన సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

# రైతులంటే రేవంత్ రెడ్డికి చిన్న చూపు

మొదటి పేజీ తరువాయి...

అనంతరం మీడియాతో మాట్లాడుతూ ... ఈ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి పదకొండు నెలలు అవుతుందని,రైతు డిక్లరేషన్ పేరుతో అనేక రకాల హామీలు ఇచ్చారని,రైతు భరోసా,రైతు రుణమాఫీ,రైతు కౌలు భరోసా,రైతు కూలీ భరోసా అనే హామీలు ఇచ్చారని అమలు చేయడం మరిచారని మండిపడ్డారు.ధాన్యం మీద రూ.500 రూపాయల బోనస్ మరిచారని,దొడ్డు వడ్లకు ఇవ్వమని, సన్న వడ్లలకు ఇస్తామని, సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. మార్కెట్ యార్డు లోకి ధాన్యం వచ్చాకా బోనస్ రాధని తెలుపుతున్నారు...64 లక్షల రైతులు పంట రుణాలను తీసుకుంటే...17 లక్షల రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని,సిఎం ఎన్నికల ముందు మీడియా తో మాట్లాడుతూ రైతులు ఎవరైనా బ్యాంక్ లో రుణాలు తీసుకుంటే సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మాఫీ చేస్తామని తెలిపారని,మూసి ప్రక్షాళన రూ.1లక్ష50 కోట్లు ఎప్పుడు వస్తాయో తెలియదని, మూసి నదికి ఏమి ఇచ్చారు అని యాత్ర చేశారు. యాత్ర ధాన్యం కొనుగోలు కేంద్రాలలో చేయాలని, రెండు నెలలు అవుతున్న పంట ఎందుకు కొనుగోలు చేయలేదని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలానే చేసిందని, సన్న వడ్లు వొద్దు దొడ్డు వడ్లు ముద్దు అన్నాడని, రైతులు చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఇబ్బంది పడుతుంటే ముఖ్యమంత్రి మూసి నది ప్రక్షాళన అని యాత్ర చేశాడు...బోటు షికారు చేశాడు కానీ కళ్ళాల లోకి రాకుండా వెళ్ళాడు ... దుయ్యబట్టారు. తెలంగాణ కు సంధించి ఏ సమస్య పరిష్కరించారని...మిగతా రాష్ట్రాల ఎన్నికల ప్రచారంకి ముఖ్యమంత్రి వెళ్తున్నాడుమహిళలకు రూ.2500 ఇచ్చామని డబ్బా కొట్టుకుంటున్నారుకళ్యాణ లక్ష్మి, పథకానికి బంగారం ఇవ్వలె,నిరుద్యోగ భృతి ఇవ్వలేదుఅడ్డొస్తే బుల్డోజర్ లతో తొక్కిస్త అని మాట్లాడుతున్నాడనిధాన్యం కొనుగోలు డబ్బులు ప్రతి పైసా మోడీ కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, క్వింటాలుకు మద్దతు ధర, మార్కెట్ ఫీజ్ ,హమాలీ ఛార్జ్,ట్రాన్స్పోర్ట్ ఛార్జ్ ,ఐకేపీ ,రైతు సంఘాలకు కమిషన్,గోడౌన్ లా ఛార్జ్,ఉద్యోగుల చార్జీలు,బస్తాలు నింపే ఖర్చు కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది... గోనే సంచులు కూడా కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. మరి ధాన్యం కొనుగోలు చేయడానికి రాష్ట్రానికి ఏమి నొప్పి అని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం ఏటా వరి రైతుల కోసం 90 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని రూ.27 వేల కోట్ల ఖర్చు పెట్టిన తీసుకుంటున్నారని, రైతులంటే రేవంత్ రెడ్డి కి చిన్న చూపురెండు నెలలుగా ధాన్యం కొనుగోలు చేయకపోవడం ఇందిరమ్మ పాలన,ప్రజా పాలాన అని ఎద్దేవా చేశారు. 65 సంవంవత్సరాలుగా



రూ.1300 వున్న వరి ధాన్యం గిట్టు బాటు ధరని, మోడీ వచ్చిన పది సంవత్సరాల లో రూ.2300 చేశాడు వరి ధాన్యం కళ్లాలలో ఒక్క అధికారి కూడా లేడు 83 కోట్ల ప్రజలకు మోడీ ఉచితంగా ఐదు సంవత్సరాలు గా బియ్యం ఇస్తున్నాడని, రాహుల్ గాంధీ కి దమ్ము ధైర్యం ఉంటే చిత్త శుద్ధి వుంటే తెలంగాణ వున్న ధాన్యం కళ్ళాలలోకి రావాలని కోరారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు,పథకాలు అమలు అవుతునాయా అని అడిగారు.హర్యానా లో రైతులు కర్రు కాల్చి వాత పెట్టారు కాంగ్రెస్ పార్టీ ను జాడ లేకుండా ఓడగొట్టారు.అనేక ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టారు కనీసం ఒక కిలో వడ్లు కూడా కొనలేదురైతులకు త్రాగునీరు, టార్పల్,వుందా మంటే నిలువ నీడ లేదు..ఈ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి వెంట ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నరసయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, సన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్నాటి ధనుంజయ గోరంటి సుదర్శన్ రెడ్డి ,గోరంటి వినయ్ కుమార్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి, మండల అధ్యక్షుడు గుండ్ల రాజు యాదవ్, పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్ మరియు జిల్లా మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# రైతులకు పూర్తి రుణమాఫీ చేసి తీరుతాం

## మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించాలి : మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**రామన్నపేట, నవంబరు9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామి ప్రకారం ఈ డిసెంబర్ నెల లోపు పూర్తి రుణమాఫి చేసి తీరుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ,చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగెశ్వర్‌రావు స్పష్టం చేశారు.మండల కేంద్రంలో ప్రాదమిక వ్యవసాయ సహకార సంఘ నూతన భవనాన్ని ఆయన శనివారం స్థానిక ఎమ్మెల్యె వేముల వీరేశంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వసతులతో కూడిన ప్రత్యేక భవనాన్ని నిర్మించుకున్నందుకు సింగిల్ విండో చైర్మన్ నంద్యాల నర్సింహారెడ్డిని ప్రశంసించారు.ఈ భవన సముదాయానికి కావలసిన పూర్తి సౌకర్యాలు ఏర్పాటు కోసం ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని స్పష్టంచేశారు.ఈ సందర్బంగా స్థానిక ఎమ్మెల్మె వేముల వీరేశం రామన్నపేటలో ప్రత్యేక మార్కెట్ కమిటిని ఏర్పాటు చేయాలని అలాగే ఆబ్కాబ్‌లో 10కోట్ల రూపాయల వస్త్రాలు పేరుకుపోయి నిలువలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మంత్రిని కోరడంతో త్వరలో ప్రత్యేకంగా మార్కెట్ కమిటిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హామినిచ్చారు.గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సమకూర్చుకోలేక అన్ని రంగాల ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారు కేంద్రం ద్వారా వచ్చే నిధులను వినియోగించుకుంటున్నామని రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కోసం 30వేల కోట్లతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు,ఇప్పటికే 7800 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫి చేసినదాంట్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే అత్యదికంగా రైతులు రుణమాఫీ పొందినట్లు,ప్రస్తుతం మిల్లర్లు ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని సూచించారు. స్త్రీ శక్తి మహిళల ద్వారా ప్రత్యేకంగా చీరలను తయారు చేయించి రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు చీరల పంపిణి చేపడతామని ఈ ప్రాంతంలో సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యె వేముల వీరేశంకు తెలియజేయాలని వారి ద్వారా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి,డిసిఎంసి వెంకట్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి,డైరెక్టర్‌లు కన్నెగంటి వెంకటేశ్వరాచారి ,నక్క యాదయ్య,సిఇవో జంగారెడ్డి,నాయకులు గంగుల రాజిరెడ్డి,జినుకల ప్రభాకర్,తాటిపాముల శేఖర్,కూనూరు సాయి,పూస బాలకిషన్,ఎండి జమీరుద్దీన్, ఎండి అక్రం,తదితరులు పాల్గొన్నారు.

# రహదారులే రైతుల కల్లాలు

మొదటి పేజీ తరువాయి...

సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రధాన రహదారులపై, గ్రామాలకు వెళ్లే రహదారులపై కూడా కల్లాలు కనిపిస్తున్నాయి. కల్లాలు లేక ఇబ్బందులు పడుతుండడంతో రైతుల ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వము జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కల్లాల మంజూరుకు పథకాన్ని ప్రవేశపెట్టింది. పలుచోట్ల కల్లాలు నిర్మించారు. రెండేళ్లుగా ఈ పథకము ముందుకు సాగడం లేదు. మధ్యలోనే నిలిపివేయడంతో కొన్ని కల్లాలు నిర్మాణాన్ని పూర్తి చేసుకోగా మరికొన్ని కల్లాలు అసంపూర్తిగా మిగిలాయి. దీంతో రైతులు రహదారులని కళ్ళాలుగా ఉపయోగించుకుంటున్నారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలో కల్లాలను నిర్మించుకునేందుకు గత ప్రభుత్వం అవకాశం కల్పించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపంతో మధ్యలోనే పథకం నిలిచిపోయింది. రైతుల ఇబ్బందులను గుర్తించి తిరిగి పథకాన్ని పునరుద్ధరిస్తే ప్రయోజనం కలుగుతుంది. కానీ ప్రస్తుతం పునరుద్ధరించే అవకాశం కనిపించడం లేదు. రైతు భరోసా పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేని ప్రభుత్వము కల్లాలు నిర్మించే పథకాన్ని ముందుకు తీసుకెళ్తుంది అనుకోవడం రైతులకు నమ్మకాన్ని కలిగించడం లేదు. ఈ క్రమంలోనే ఆశలు వదులుకున్న రైతులు రహదారులను కల్లాలుగా చేసుకోవాలని నిర్ణయించుకొని పనులు పూర్తి చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 13,831 కల్లాలు మంజూరు కాగా కేవలం 2,369 కల్లాలు మాత్రమే పూర్తయ్యాయి. ఇందుకుగాను ప్రభుత్వం 15.07 కోట్లు మంజూరు చేసింది. ఆయా గ్రామాల్లో కల్లాలు పలు దశల్లో ఉన్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కల్లాలను నిర్మించే కార్యక్రమం చేపట్టారు. సూర్యాపేట జిల్లాలో 3,715 కల్లాలు మంజూరు కాగా 825 పూర్తి అయ్యాయి. మిగిలినవి అసంపూర్తిగా ఉన్నాయి. నల్లగొండ జిల్లా లో 6,752 కల్లాలు మంజూరు కాగా 1,255 కల్లాలు పూర్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 3,364 కల్లాలు మంజూరు కాగా 289 కల్లాలు మాత్రమే నిర్మాణము పూర్తి చేసుకున్నాయి. నిర్మాణము పూర్తిచేసిన కల్లాలకు పైకాన్ని అధికారులు చెల్లించారు. మిగిలినవి వివిధ దశల్లో ఉండటంతో పైకము చెల్లించలేదు. ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రికార్డు స్థాయిలో వానకాలము వరి దిగుబడి వచ్చింది. సూర్యాపేట జిల్లాలో 3,95,090 ఎకరాల్లో సన్న, దొడ్డు రకం వరి సాగు చేశారు. నల్లగొండ జిల్లాలో 5,10,182 ఎకరాల్లో వరి సాగు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,59,498 ఎకరాల్లో సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని సాగు చేశారు. రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి కావడంతో ధాన్యం నూర్పిడికి కల్లాలు లేక నానా అవస్థలు రైతులు పడుతున్నారు. రహదారులపై ఖాళీ సంచులు, పట్టాలు వేసి ధాన్యం ఆరబోసుకుంటున్నారు. రహదారులకు ఇరువైపులా ధాన్యపు రాశులు కుప్పలు తెప్పలుగా కనిపిస్తున్నాయి. గతంలో రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలోనే కొంత స్థలంలో ధాన్యాన్ని ఆరబెట్టేవారు. ప్రస్తుతము రహదారులపైనే ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. వరి కోతలు, పంట నూరుపిడికి రైతులు యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. వ్యవసాయ కూలీల కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్న రైతులు యంత్రాలను వినియోగించక తప్పడం లేదు. తక్కువ సమయంలో వ్యవసాయ పనులు పూర్తి అవుతుండడంతో యంత్రాలను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో రహదారులను కల్లాలుగా ఎక్కువ శాతం ఉపయోగించుకుంటున్నారు. నిర్మాణంలో ఉన్న కల్లాలు పూర్తి కావాలంటే ప్రభుత్వము పథకాన్ని పునరుద్ధరించాలని పలువురు రైతులు కోరుతున్నారు. లేని పక్షంలో రహదారు లు తమకు కల్లాలుగా మారుతాయని, ప్రత్యామ్నాయ మార్గాలు లేక రహదారులను ఉపయోగించుకోక తప్పదు అంటున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. దగ్గరికి వచ్చేంతవరకు కల్లాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం పథకాన్ని పునరుద్ధరించి కల్లాలు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని పలు రైతుల కోరుతున్నారు.

# రిజిస్ట్రేషన్ రద్దు సొమ్ము ఇప్పట్లో అందేనా ?


మొదటి పేజీ తరువాయి...

ఇదిలా ఉండగా ... భూసమస్యలకు చెక్‌పెడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ 2, 2020న ధరణి రిజిస్ట్రేషన్‌లకు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో రెవెన్యూ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయో తప్ప తీరడం లేదు. కాగా వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాలు ఇతర స్థిరాస్తులు రిజిస్ట్రేషన్ మొదలగు స్లాట్‌లను బుక్ చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చార్జీగా ఆస్తి మార్కెట్ విలువపై 7.5 శాతం ఓటేషన్ రుసుము కింద ఎకరాకు రూ.2500ల చొప్పున చెల్లిస్తేనే స్లాగ్ నమోదు అవుతున్నాయి. ఆ తరువాత ఏ కారణం చేతనైనా లావాదేవీలను అధికారులు తిరస్కరణకు గురైతే సదరు రైతులు రిజిస్ట్రేషన్‌ల నిమిత్తం చెల్లించిన సొమ్మును తిరిగి సదరు బాధిత రైతుల దరికి చేరడం లేదు. దీనికి తోడు ఏదైనా వివాదాల వల్ల కక్షిదారులే బుక్ చేసుకున్న స్లాట్‌ను రద్దు చేసుకుంటే వారు చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజు సొమ్ము తిరిగి వెనక్కి రావడం లేదు. నాలుగేండ్లు గడిచిపోతున్నా ధరణి రిజిస్ట్రేషన్ ద్వారా పట్టాల మార్పిడి కోసం చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజు స్లాట్‌లను రద్దు చేసుకున్నా తిరిగి రాకపోతుండడంతో అనేకమంది ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో లిఖితపూర్వకంగా తమ గోడు వెళ్ళబోసుకున్నా కనికరించే నాధుడే కరువయ్యారంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వేలాదిమందికి రిజిస్ట్రేషన్‌ల రద్దు చేస్తున్న సొమ్ము అందని ద్రాక్షలానే మారింది. భూముల క్రయవిక్రయాలకు పారదర్శకంగా ఉండాలని, త్వరిత గతిన రిజిస్ట్రేషన్ పూర్తి కావాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో ప్రారంభించి నాలుగేండ్లు గడిచిపోతున్నా స్లాట్ నమోదుకు స్టాంప్ డ్యూటీ ఫీజు, బదిలీ సుంకం పేరిట చాలా రుసుము ఆన్‌లైన్‌లో చెల్లిస్తున్నారు. ఎకరం భూమి రిజిస్ట్రేషన్‌కు సేల్‌డీడ్‌కు 4 శాతం, గిఫ్ట్‌డీడ్ 3శాతం రుసుము చెల్లిస్తున్నారు. వారసత్వ భూముల విషయంలో సమస్యలు తలెత్తడం, మిస్సింగ్ సర్వే నెంబర్‌లు ఉండడం, ఆన్‌లైన్‌లో ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం చేసుకున్నా సర్వే నెంబర్‌ను ఆన్‌లైన్‌లో కనిపించకపోతుండడంతో భూబదలాయింపులపై అభ్యంతరాలు వ్యక్తం అవ్వడం, వ్యక్తిగత ఇతర కారణాలతో చివరి క్షణంలో ఉన్నరిజిస్ట్రేషన్‌లు ఆగిపోతున్నాయి. రద్దు అయిన రిజిస్ట్రేషన్‌లకు స్టాంప్‌డ్యూటీ కింద చెల్లించిన వేలాది రూపాయలు నాలుగేండ్లు గడిచిపోతున్నా తిరిగి రైతుల దరికి చేరకపోతుండడంతో పడరాని పాట్లు పడుతున్నారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుని అనివార్య కారణాల వల్ల స్లాట్‌లను రద్దు చేసుకుంటే సదరు సొమ్ము గోవిందేనా అనే భావన అన్నదాతల్లో వ్యక్తం అవుతుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 5వేల పైచిలుకు రద్దు అయిన స్లాట్‌లు ఉన్నట్లు సమాచారం. ఇందుకు గాను రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసుకున్న రైతులకు తిరిగి చేరాల్సిన రద్దు సొమ్ము అందేదెన్నడు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్ రద్దు సొమ్మును తక్షణమే బాధితుల రైతు కుటుంబాలకు తిరిగి చెల్లింపులు జరిగేలా ప్రత్యామ్నాయ మార్గదర్శకాలు జారీ చేసి ఏ మేరకు అండగా నిలుస్తారో వేచి చూడాల్సిందే.

# తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ రాష్ట్ర లోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు శుక్రవారంాడు కుడి కాలువ పైన ఏర్పాటుచేసిన వాటర్ గేజ్ వద్ద వాటర్ రీడింగ్ తీసుకోకుండా తెలంగాణ ఇరిగేషన్ శాఖ అధికారులను, క్రింది స్థాయి సిబ్బందిని ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఇరిగేషన్ శాఖ అధికారులు అడ్డుపడ్డారని తెలుస్తుంది. ఈ దశలో రెండు రాష్ట్రాలకు చెందిన ఇరిగేషన్ శాఖకు చెందిన సిబ్బంది ఒకరినొకరు నెట్టుకోవడం, తోసుకోవడం వరకు వ్యవహారం వెళ్ళింది. ఈ దశలో ఆంధ్ర ప్రాంత ఇరిగేషన్ శాఖ అధికారులు కుడి కాలువ కు సంబంధించిన నీటి విడుదల లెక్కలు చెప్పాలని, రీడింగులు తీయవద్దని... మీరు ఎవరికైనా చెప్పుకోండని... బెదిరింపు ధోరణితో ఆంధ్ర ప్రాంత ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది వ్యవహరించారని తెలంగాణ ప్రాంత ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు, కిందిస్థాయి సిబ్బంది పేర్కొంటున్నారు. జరిగిన విషయాన్నంతటిని క్షుణ్ణంగా తెలంగాణకు చెందిన ఇరిగేషన్ శాఖ అధికారులు అదే రోజు తెలంగాణ ఇరిగేషన్ శాఖ ఉన్నతధికారులకు, కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ అధికారులుకు తెలియజేసినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా కె ఆర్ ఎం బి అధికారులు కలగజేసుకొని నాగార్జునసాగర్ డ్యాం పై రెండు తెలుగు రాష్ట్రాల్లో జలవివాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



## సదరన్ సమ్మేళనంను విజయవంతం చేయండి

మాడుగులపల్లి, నవంబర్ 9 (ప్రభాతవార్త):



నల్లగొండలోని ఎన్‌జి కళాశాల మైదానంలో నవంబర్ 10న నిర్వహించనున్న సదరన్ సమ్మేళనం కార్యక్రమాన్ని మండలంలోని యాదవ సోదరులందరూ పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున తమ తమ పొట్టేళ్ళు, దున్నలతో పాల్గొని సాయంకాలం నిర్వహించే ర్యాలీ, కళా బృందం సమ్మేళనంలో పాల్గొని యాదవ సంస్కృతిని యావత్ దేశానికి చాటి చెప్పేలా మండల యాదవ సోదరులందరూ పాల్గొనాలని మాడుగులపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు చింతకాయల సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు.

## ట్రాన్స్ ఫార్మార్ అందజేత :

మాడుగులపల్లి, నవంబర్ 9 (ప్రభాతవార్త :

మండలంలోని అగా మోత్కూర్ గ్రామ ప్రజలు కొన్ని రోజులుగా విద్యుత్



సరఫరాలో అంతరాయం వలన రాత్రి పూట ఇండ్లల్లో ఫ్యాన్లు, బల్బులు లోవోల్టేజ్ కరెంటు కారణంగా రావడం లేదని గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా కరెంటు ఏఈతో మాట్లాడి ట్రాన్స్ ఫార్మర్‌ను మంజూరి చేయించినట్లు ఆగా మోత్కూర్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఆడేం యాదయ్య తెలిపారు. అయన వెంట లైన్‌మెన్ రమణయ్య, ఉశయ్య, రామకృష్ణ, శంకర్, మొదలగువారున్నారు.

## సర్వేలో భాగంగా తనిఖీ చేసిన డిఆర్‌డిఓ పిడి శేఖర్‌రెడ్డి

కేతేపల్లి, నవంబర్ 9, (ప్రభాతవార్త):

సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సర్వేలో భాగంగా కేతేపల్లి జిపిలో



తనిఖీ చేసిన డిఆర్‌డిఓ పిడి శేఖర్‌రెడ్డి సర్వే పరిశీలించి ముందుగా ఎక్కడ నుండి ఎక్కడ వరకు సర్వే చేస్తారు అనే విషయం సంబంధించిన గృహ యజమానులకు ముందు రోజు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టేదారు పాస్‌బుక్ కుటుంబ సభ్యులు అందరినీ దగ్గర ఉంచుకోవాలని జిపి వర్కర్స్ ద్వారా తెలియజేయాలని తెలపడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపిడివో బి.శ్రీనివాస్‌రావు, ఎంపిఓ నాగమణి, పంచాయతీ కార్యదర్శి, ఎన్యుమరేటర్ సృజన పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

మద్దిరాల, నవంబర్ 9 (ప్రభాతవార్త):

గ్రామంలోని సుంచు విజయ్ తండ్రి అవిలయ్య పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మీద రిజిస్టర్ అయిన ఎస్సీ ,ఎస్టీ కేసు విషయంలో శనివారం సూర్యాపేట సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ జి.రవికుమార్ సంఘటన స్థలంను సందర్శించి సాక్షులను విచారించామని తెలిపారు.

## పూలమాల వేసి నివాళులర్పించిన దైద రవీందర్

కేతేపల్లి, నవంబర్ 9, (ప్రభాతవార్త):

నకిరేకల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొబ్బిలి నరసింహారెడ్డి సతీమణి బొబ్బిలి సరోజిని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు



దైద రవీందర్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి: తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల, నవంబర్ 9 (ప్రభాతవార్త):

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు



లేకుండా జాగ్రత్త వహించాలని ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు సూచించారు. కుటుంబ సభ్యుల పూర్తి వివరాల సేకరించి సర్వే పత్రంలో ఆయా వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

మద్దిరాల, నవంబర్ 9 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని కుక్కడం గ్రామశివారులో పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన చిర్ర రవి అనే అతను పేదలకు పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల ద్ద కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు అమ్ముకొని లబ్ధిపొందేందుకు బైకుపై రెండు బ్యాగులలో అక్రమంగా రవాణా చేస్తున్న ఒక క్వింటా బియ్యాన్ని తీసుకొని వెళ్లుతుండగా సమాచారం మేరకు అతని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరన్న తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

## నేరాలు-దారుణాలు

## జవహార్ నవోదయలో 9వ, 11వ తరగతులకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి

పెద్దవూర, నవంబర్ 9 (ప్రభాతవార్త):

మండలంలోని చలకుర్తి జవహార్ నవోదయ విద్యాలయంలో తరగతులు 9వ, 11వ తరగతులలో ఖాళీ సీట్ల ప్రవేశం కొరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ కొనసాగుచున్నదని జవహార్ నవోదయ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులు 19వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. కరెక్షన్ విండో ఆన్‌లైన్ దరఖాస్తుల ధాఖలుకు చివరి తేదీ తరువాత రెండు తెరచి ఉంటుందని తెలిపారు.

## మండల వ్యాప్తంగా ప్రారంభమైన కుల ఆర్థిక సర్వే : ప్రత్యేక అధికారి శిరీ

మునగాల నవంబర్ 9 (ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా నేటి నుంచి సమగ్ర కుల ఆర్థిక సర్వే ప్రారంభమైందని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో మండల ప్రత్యేక అధికారి శిరీష పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు మండల వ్యాప్తంగా సర్వే నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం నియమించిన 121 మంది సిబ్బందికి సర్వేపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నదని ఈ కుల ఆర్థికసర్వే నేటి నుండి మండలంలో మండల వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలలో 2011 సెన్సస్ ప్రకారంగా ఉన్న 86 నిఠీ లలో 12858 ఇండ్లకు కుటుంబాల వివరాలు తీసుకోగా, ప్రస్తుతానికి సుమారు 15472 కుటుంబాలు గణాంకంలోకి వచ్చినవని, వాటిని ప్రస్తుతానికి 110 ఎనిమలరేటర్స్ 11 మంది సూపర్వైజర్లు కలెక్టర్ ఆదేశాల మేరకు నియామకమై చేసామన్నారు.నేటి నుండి ఇంటింటి సర్వే కి సంబంధిత ఉద్యోగస్తులు సిబ్బంది గ్రామాలలోని ప్రతి ఇంటికి వచ్చి వారి కుటుంబ సమగ్ర వివరాలను నమోదు చేశారని ఆమె తెలిపారు,కావున మండల ప్రజలు, అధికారులు, అనధికారులు రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల పంచాయతీ అధికారి ధారా శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, నవంబర్ 9, (ప్రభాతవార్త):



కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో మాజీ ఎంపిటిసి తమ్మనగోటి సాగర్ సోదరుడు వేణు అనారోగ్యంతో మరణించగా ఇనుపాముల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ లీడర్లు స్థానిక నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెల్లగా వెంటనే స్పందించి హుటాహుటిన అక్కడకు చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరార్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం బుడిగె శ్రీను తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. మేక కృష్ణారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా మల్లీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్లతో మాట్లాడి మీ ఆరోగ్యానికి నా బాధ్యత అని హామీ ఇవ్వడం జరిగింది. బత్తుల వేణు మాధవరెడ్డి అమ్మ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. మన్నెం మల్లికార్జున్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారికి ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పందిరి కృష్ణయ్య రెండవ కోడలు అకాలమరణం చెందగా తనభర్త ఆరోగ్యం అంతంత మాత్రమే ఉండగా వారి పిల్లలను నేనే చదివిస్తానని వారికి



# జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు ఏర్పాట్లు

## ఈనెల 11 నుంచి 14 వరకు నిర్వహణ



**నడిగూడెం, నవంబర్ 9 , ప్రభాతవార్త**

పదవ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ఈనెల 11 నుంచి 14 వరకు నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జనగాం జిల్లాలోని గురుకుల పాఠశాలల విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటున్నారు. 9 పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ప్రతిభను చాటనున్నారు. వాలీబాల్, కబడ్డీ, కోకో తదితర పోటీలతోపాటు స్పోర్ట్స్ కూడా నిర్వహించనున్నారు. 9 పాఠశాలల నుండి 765 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారు. ఈ మేరకు ఆటలు ఆడేందుకు గ్రౌండ్ సిద్ధం చేశారు. వివిధ పోటీలకు సంబంధించి కోర్టులను సిద్ధం చేశారు. గత పది రోజులుగా క్రీడల నిర్వహణ ఏర్పాట్లలో ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ మేరకు కమిటీలను కూడా ఏర్పాటు చేశారు. జోనల్ అధికారి విద్యా రాణి క్రీడల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఆట స్థలాన్ని, క్రీడల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను చూశారు. శనివారం పేరెంట్స్ కూడా క్రీడల నిర్వహణకు సంబంధించి ఆట స్థలాన్ని తదితరు ఏర్పాట్లను పరిశీలించారు. తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఆర్ ఐ గోపాలకృష్ణ తదితరులు క్రీడల నిర్వహణకు సంబంధించి వివరాలను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి నీ అడిగి తెలుసుకున్నారు. ఈనెల 11న జోనల్ మీట్ ప్రారంభం కానుంది. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఎన్. కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తదితరులు జోనల్ మీట్ ను ప్రారంభించనున్నారు. అందరికీ ఆహ్వానాలను పంపినట్లు, క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ప్రిన్సిపాల్ వాణి తెలిపారు. కమిటీ సభ్యులు కేటాయించిన పనులు పూర్తిచేసే పనుల్లో ఉన్నారు. ఈనెల 14న క్రీడల ముగింపు ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**నడిగూడెం, నవంబర్ 9, ప్రభాతవార్త**

నడిగూడెం మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించిన,ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగర్జున రెడ్డి, సూర్యాపేట జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి ఆధ్వర్యం లో శనివారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ,వచ్చిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని, సన్న రకం కాకుండా లావు రకం వ రిధాన్యాన్ని కి,కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజాసంఘాల నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, జే నరసిం హారావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కోరుట్ల శ్రీనివాస్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**కోదాడ నవంబర్ 6, ప్రభాతవార్త:**

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే. సురేష్ అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శనివారం కోదాడ మండల న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ సహాయం అవసరమైన వారికి సేవాభావం తో సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ సేవలను అవసరమైన వారు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కే మూర్తి, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లింపు కోరుతూ నిరసన చేపట్టిన మున్సిపల్ కార్మికులు

**కోదాడ, నవంబర్ 9, ప్రభాతవార్త:**

ఆరు నెలలగా జీతాలు అందక ఇబ్బంది పడుతున్నామని ఆరోపిస్తూ కోదాడ మున్సిపల్ కార్మికులు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల నుండి కోదాడ మున్సిపాలిటీలో సుమారు 100 మంది కమాటీలు కొలువు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. మాతో అన్ని రకాలుగా పారిశుద్ధం పనులు చేయించుకుని జీతం అడిగితే మాత్రం ఇవ్వటం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు విన్నవించుకున్న ఏటువంటి ఫలితం లేక పోయిందన్నారు. కోదాడ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం శ్రమిస్తున్నప్పటికి తమ జీతాలు ఇవ్వడంలో సంబంధిత అధికారులు అలసత్వం వహిస్తున్నారు, జీతాలు రాక కుటుంబ పోషణ భారం అయిందని కన్నీటి పర్యంతమయ్యారు. పిల్లలకు స్కూల్ ఫీజు



కూడా కట్టలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో జీతాలు చెల్లించాలని వారు కోరారు.

### మూడు నెలల వేతనాలు మాత్రమే చెల్లించాలి : మున్సిపల్ కమిషనర్ రమాదేవి

గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వాలని కార్మికులు చేస్తున్న అభియోగం సరైనది కాదు. జీతాలు ఇవ్వాల్సింది మూడు నెలలు మాత్రమే. ఆందోళన చేస్తున్న కార్మికులు అవుట్సోర్సింగ్ కార్మికులు కాదు, రోజువారి కూలి కార్మికులు. బడ్జెట్ ఉన్నప్పుడు జీతాలు చెల్లిస్తామని ముం దుగానేతెలియజేశాముత్వరలోనే జీతాలు చెల్లిస్తాం.

## సిపిఎం కార్యదర్శిగా సత్యనారాయణ

**నడిగూడెం, నవంబర్ 9, ప్రభాతవార్త**

సిపిఎం నడిగూడెం మండల కార్యదర్శిగా బృందావనపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ సత్యనారాయణని ఎనిమిదో మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు, మట్టిపల్లి సైదులు ఆధ్వర్యంలో నూతన కమిటీని 21 మందితో



ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా బెల్లంకొండ సత్యనారాయణ మండల కమిటీ సభ్యులు గా బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కొరట్ల శ్రీనివాస్,ఏనుగుల వీరాంజనేయులు, ఎస్.కె లతీబాబు, బెల్లంకొండ హనుమయ్య, రేఖ తిరపయ్య, ఎస్కె సైదా హుస్సేన్,పి హనీ,బొడ్డు వెంకటనారాయణ, పసుపులేటి నాగమణి,ఎస్కె మస్తాన్, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, కన్నెబోయిన సైదులు, మల్లెల స్వాతి, కాసాని కిషోర్,సంపతి పిచ్చయ్య, మల్లెల ఎంకన్న, మాతంగి వీరయ్య, కేశగాని భద్రయ్య, వీరబోయిన సైదులుని ఎన్నుకోవడం జరిగింది.ఈ మహాసభకి సభాధ్యక్షులు కొరట్ల శ్రీనివాస్, పసుపులేటి నాగమణి, అధ్యక్ష వహించగా జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకట్ రెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జె నరసరావు, ఏనుగుల వీరాంజనేయులు పాల్గొన్నారు.






## దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా చింతాబాబు

**కోదాడ, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కోదాడకు చెందిన చింతా బాబు మాదిగ నియామకం అయ్యారు. శనివారం హైదరాబాదులో జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ చింతా బాబును ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణకై చింతాబాబు మాదిగ గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి అభ్యున్నతకై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని సీనియర్ నాయకుడిగా వారి సేవలను గుర్తించి నియమించినట్లు తెలిపారు.అనంతరం చింతాబాబు మాదిగ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు మేడి పాపయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు, ప్రధాన కార్యదర్శిమరికంటి అంబేద్కర్ మాదిగ,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పల్లేటి లక్ష్మణ్ మాదిగ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ విద్యార్థినుల క్షేత్రస్థాయి పర్యటన

**కోదాడ, నవంబర్ 9, ప్రభాతవార్త:**



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్స్ విభాగం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా మోతుగూడెం వద్ద ఉన్న దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్లాంట్స్ ను సందర్శించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ శనివారం తెలిపారు. ఈ క్షేత్రస్థాయిల పర్యటనలో విద్యార్థులు దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ మర్దన శక్తి సామర్థం 1050 మెగా వాట్స్ విద్యుత్ యూనిట్లను పరిశీలించినట్లు తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థినులలో విజ్ఞానాన్ని పెంపొందించుటకు దోహద పడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివాజీ, నర్మద,రామకృష్ణ పాల్గొన్నారు.

## సర్వే మెటీరియల్ పంపిణీ

**నడిగూడెం, నవంబర్ 9, ప్రభాతవార్త**

నడిగూడెం మండల పరిధిలో శనివారం సామాజిక ఆర్థిక రాజకీయ ఉద్యోగ కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లకు ఆన్ సూపర్వైజర్లకు రైతు వేదిక యందు శిక్షణ తరగతులు నిర్వహించారు. డోర్ టు డోర్ సర్వేని ప్రారంభించుట జరిగినది .గ్రామంలో అన్ని కుటుంబాలకు సంబంధించిన సభ్యులు సర్వేక సంబంధించి పూర్తి సమాచార యుక్తముగా అందుబాటులో ఉండి సర్వే చేయు అధికారులకు సహాయ సహకారాలు అందించాలని సర్వేని నడిగూడెం మండలంలో పూర్తిస్థాయిలో విజయవంతం చేయుటకు అందరు పాలుపంచుకోవాలని కోరారు. మెటీరియల్ కెన్యుమరేటర్లకు పంపిణీ చేశారు. సర్వే పకడ్బందీ గా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.




# చదువే లక్ష్యయంగా విద్యార్థులు ముందుకు సాగాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 9 శనివారం ఆయన నల్గొండ జిల్లా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో సుమారు 37.95 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అకడమిక్ భవనం,విద్యార్థినిల వసతి గృహం, అంతర్గత సిసి రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పనులన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఇందుకు ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకెళ్లాలని అన్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్ మహిళ అని ఆమెను స్ఫూర్తిగా తీసుకొని చదవాలని, అమ్మాయిలకు పిలుపునిచ్చారు. అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. యూనివర్సిటీలో జిమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలకు దీటుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇసుకున్నదని, ఇటీవల కాలంలో అన్ని కులాల విద్యార్థులకు ఒకే దగ్గర ఉండే విధంగా 150 నుండి200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టల్లు కట్టిస్తున్నామని ,ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున వీటిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఐటీ శాఖ సహకారంతో, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నైపుణ్యాల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసేందుకు దృష్టి సారిస్తానని తెలిపారు .అలాగే యూనివర్సిటీ విద్యార్థినిలను దృష్టిలో ఉంచుకొని ప్రతివారం ఒక గైనకాలజిస్ట్ ను, జనరల్ ఫిజిషియన్ ను యూనివర్సిటీకి పంపించడం జరుగుతుందని చెప్పారు. అమ్మాయిలు బాగా చదువుకోవాలని, ప్రస్తుతం ప్రపంచాన్ని మహిళలు నడిపిస్తున్నారని తెలిపారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ హుసేన్ మాట్లాడుతూ 254 ఎకరాలలో విస్తరించి ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో కొత్త అకాడమిక్ భవనాలతో పాటు, సైన్స్ భవనం అవసరము ఉన్నాయని, అంతేకాక బీఈడీ,లా , నైపుణ్యాల అభివృద్ధి సంస్థ వంటి కోర్సులు, వాటికి వసతులు కావాలని, ఇందుకోసం మొత్తం 350 కోట్ల రూపాయల ప్రతిపాదనలను రూపొందించడం జరిగిందని, వాటిని మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రవికుమార్, ప్రొఫెసర్లు ,అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితరులు హాజరయ్యారు





# హాలియాలో సామాజిక సర్వే



**హాలియా, ప్రభాతవార్త: నవంబర్ 9:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను హాలియా లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి పాల్గొని వివరాలు నమోదు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి బిక్షపతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మల్లి రెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే కు వివరాలు తెలియజేసిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు

**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 9 :**
సామాజిక సాధికారత కోసం ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా ఈరోజు నాగార్జునసాగర్ లో స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి నివాసంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న అధికారులు వారికి తమ వివరాలు తెలియపరిచిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు.



# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 9 :**
శనివారం నుండి ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు కార్యక్రమంలో భాగంగా ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ, హైదర్ ఖాన్ గూడా కాలనీలలో పర్యటించి ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను పర్యవేక్షించారు. ముందుగా శ్రీనగర్ కాలనీకి వెళ్లి అక్కడ ఎన్యుమరేటర్ తో పాటు గృహ యజమానితో వివరాల నమోదును పరిశీలించారు. సర్వే ఎందుకోసం నిర్వహిస్తున్నారని గృహ యజమానిని అడిగారు. అనంతరం హైదర్ ఖాన్ గూడ వెళ్లి అక్కడ జరుగుతున్న సర్వే ను పరిశీలించారు. ఈ సర్వే వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదని ,సర్వే సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అందువల్ల సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని ఆమె కోరారు. సర్వే ఫారంలో తప్పులు లేకుండా ప్రభుత్వం సరఫరా చేసిన బుక్లెట్ సహకారంతో అన్ని కాలంస్ జాగ్రత్తగా పూరించాలని ఆమె ఎన్యుమరేటర్లకు సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా బలవంతంగా ఎవరు వివరాలు కోరడం లేదని, అందువల్లప్రజలు స్వచ్ఛందంగా పూర్తి వివరాలను సమర్పించాలని ఆమె చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే కు సంబంధించిన వివరాల పై ఎవరు ఎలాంటి ఓటిపి పంపించడం జరిగదని,అలాగే లింకులు సైతం పంపరని, అందువల్ల ప్రజలు లింకులు, ఓటీపీకి సంబంధించి ఎలాంటి భయాందోళనలు, సందేహాలు పెట్టుకోవద్దన్నారు. పూర్తి స్థాయిలో సర్వే వివరాలను డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని,సర్వే ఫారాలు భద్రతతో ప్రభుత్వ ఆధీనంలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే కుటుంబ యజమానులు సమగ్ర సర్వే కుటుంబ ఫారం పై పూర్తి సంతకం చేయాల్సిన అవసరం లేదని, కేవలం పొడి సంతకం చేసినా సరిపోతుందని స్పష్టతనిచ్చారు. ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు



## హాలియా క్లాత్, రెడీమేడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 9:**



ది హాలియా క్లాత్ ,రెడీమేడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీని శనివారం హాలియాలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా బూడిద గోవిందు ,ప్రధాన కార్యదర్శిగా జంపాల దుర్గారావు, కోశాధికారిగా గాయకవాడ శివన్నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు బూడిద గోవిందు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి అమానుషం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 9:**



హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం విడుదల చేసినా ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సాయం చేయాలని అడిగితే ఎమ్మెల్యే అని కూడా చూడకుండా పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేస్తారా అని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులపై కూడా దాడికి తెగబడుటమేనా ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే అని అన్నారు. కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పోలీసులు అరెస్టు చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## గూర్కా బహద్దూర్ కుటుంబానికి నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఆర్థిక సహాయం

..హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 9: శుక్రవారం త్రిపురారం దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించిన హాలియా పట్టణానికి చెందిన గురుక బహదూర్ కుటుంబానికి. కెజీఆర్ సోషల్ ఫౌండేషన్ తరపున 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుందూరు రఘువీర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు గౌని రాజా రమేష్ యాదవ్ ద్వారా ఆ కుటుంబానికి అందించారు. అదేవిధంగా ఆ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు తో పాటు మృతుని పిల్లలకు ఉన్నత చదువులకు భరోసా ఇచ్చారు. కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎల్లవేళలా ముందు ఉంటామని ఆయన అన్నారు.

## హాలియా గుర్కా మృతి బాధాకరం: కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్.

**హాలియా ప్రభాతవార్త నవంబర్ 9:** హాలియా మున్సిపాలిటీ... 10వ వార్డుకు చెందిన గుర్కా(హాలియా పట్టణ రాత్రి కాపలాదారుడు) బహదూర్ గుర్కా నిన్న సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. శనివారం వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని హాలియా మున్సిపాలిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల చంద్రారెడ్డి సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, చలకాని గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆవిష్కర్తలుగా ఎదగాలి


### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
### 10 లక్షల పుస్తకాలను అందించిన ప్రతీక్ ఫౌండేషన్




**నార్కట్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త**

డా॥ఎపిజె అబ్దుల్ కలాం కోరుకున్నట్లు విద్యార్థులు కలలు కనాలి వాటిని సాకారం చేసుకోవడానికి కృషి చేయాలని, నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు మరియు సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో రూ.37 కోట్ల వ్యయంతో కూడిన పరిపాలనా భవనం, బాలికల హాస్టల్‌కు అదనపు భవనం, క్యాంపస్‌లోని రెండో దశ సిసి రోడ్లు సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు.నేటి ప్రపంచానికి నైపుణ్యం కలిగిన నిపుణుల అవసరాన్ని గుర్తు చేస్తూ యువతలో సహజంగా ఉండే చలన శీలతకు భావుకత బాధ్యత జోడించి సమాజ హితమైన ఆవిష్కరణలతో దేశ సేవ చేయాలన్నారు.విశ్వవిద్యాలయ స్థాపనకు తన పాత్రను గుర్తు చేస్తూ తన దీర్ఘకాల తపన, విద్యాలయం ఎదిగి విలువైన మానవ వనరులను తయారుచేసినప్పుడు సార్థకం అవుతుందని అన్నారు.దేశంలోనే మేటి విశ్వవిద్యాలయాల్లో ఎంజియు ఒకటిగా ఎదగాలనేదే తన బలమైన ఆకాంక్ష అని అన్నారు.అంతకుముంద తన ప్రసంగంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తన ప్రసంగంలో విశ్వవిద్యాలయ ప్రగతిని గురించి తెలుపుతూ అవసరమైన నిధులు మరియు వనరుల ప్రస్తావన చేసిన విషయంపై స్పందిస్తూ ఉద్యోగ భద్రత, అవసరమైన కార్యక్రమాలకు నిధులు, క్యాంపస్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు వంటి సవాళ్ళను పరిష్కరిస్తానని హామీ ఇస్తూ రాష్ట్ర క్యాబినెట్ స్థాయిలో యునివర్సిటీ కమ్యూనిటీకి తమ అవసరాలను తీర్చేందుకు నిరంతరం కట్టుబడి ఉన్నామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు.నాన్యమైన విద్య మరియు మంచి పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధ్యాపకులను కోరారు.మహాత్ముని ఆశయాలను ప్రతిబింబించేలా ఎంజియు అభ్యాసన కార్యక్రమాలు ఉండాలని ఉద్ఘాటించారు.ఇకనుండి క్రమం తప్పకుండా విశ్వవిద్యాలయాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు.సంస్థ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, విద్యార్థులు సైతం క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలతో తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు కృషి చేయాలన్నారు.అనంతరం ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎంజియు లైబ్రరీకి విరాళంగా అందించిన రూ.10 లక్షల విలువైన పుస్తకాలను ఆవిష్కరించారు.విద్యార్థులు సోసల్ మీడియాను సవాళ్ళు ఎదుర్కొనే సాధనంగా వినియోగించుకోవాలని, నిరంతర అధ్యయనంతోనే ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం సాధ్యమవుతుందని అన్నారు.ఎంజియు ఎదుగుదలకు తన పూర్తి సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.క్యాంపస్ హెల్త్ సెంటర్‌లో రెసిడెంట్ డాక్టర్‌ను నియమించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారికి సూచించారు.వారి విద్యాపరమైన నిబద్ధత వ్యక్తిగత ఎదుగుదలకు విశ్వవిద్యాలయం యొక్క కీర్తికి కీలకమని నొక్కి చెప్పారు.ప్రభుత్వ గ్రాంట్‌ల కొరకు మరియు శాశ్వత అధ్యాపక నియామకాలు, సెల్ఫ్-ఫైనాన్స్ కోర్సులను బడ్జెట్‌గా మార్చడానికి ప్రతిపాదనలకు మంత్రి సహకారాన్ని అభ్యర్థించారు ఎంజియు విసి అల్తాఫ్ హుస్సేన్.విద్యార్థుల నైపుణ్యాల పెపునకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం కొరకు కూడా మంత్రిని అభ్యర్థించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.అలువాల రవి, ప్రొ.కె.అంజిరెడ్డి, ఓఎస్‌డి , డా॥వై.ప్రశాంతి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఎం.రమేష్, ప్రిన్సిపల్స్ డా॥రమణారెడ్డి, డా॥ప్రేమ్ సాగర్, అరుణప్రియ, డా॥దోమల రమేష్, డా॥ఉపేందర్ రెడ్డి, డా॥మద్దిలేటి, ప్రతీక్ ఫౌండేషన్ ఛైర్మన్ డా॥ఎంపీ గోనారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త





## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త**

కార్తీక మాసం సందర్భంగా ప్రతినిత్యం మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుకగల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకార్చనలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆచరిస్తున్నారు.కార్యక్రమాలలో భాగంగా కార్తీక శనివారం సందర్భంగా తెల్వాఆరుఝామునే కార్తీక దీపారాధన అనంతరం ఆలయంలో కొలువై ఉన్న ఆంజనేయస్వామికి వడమాల, తమలపాకుల పూజలు ఘనంగా నిర్వహించారు.భక్తులు భజనలు, కీర్తనలతో కొలుచుకుని భక్తిపారవశ్యంతో పూజాది కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, అర్చకులు భగవాన్ శర్మ, హక్తులు వేముల లక్ష్మి, అరుణ, కర్నాటి రమాదేవి, దూదిమెట్ల స్రవంతి, పద్మ, రజిత, మంజుల పాల్గొన్నారు.

## నూతన రిజిస్ట్రార్‌కు శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి నాయకులు

**నార్కట్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త**



ఎంజియు రిజిస్ట్రార్‌గా పూర్తి స్థాయిలో నియమితులై బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా యునివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు ప్రొ. అలువాల రవిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకా ంక్షలు తెలిపారు. యునివర్సిటీలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా ఆయనను కోరారు.కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థి నాయకులు తరుణ్, దశరథ, వాసు ప్రసాద్,సందీప్, నవీన్ పాల్గొన్నారు.

## ఓటు నమోదు మరియు సవరణలను పారదర్శకంగా చేపట్టాలి

**నార్కట్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగం పౌరులకు అందించిన విలువైన ఓటు హక్కు ను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునేందుకు వీలుగా వారు దరఖాస్తు చేసుకునే నూతన ఓటు హక్కు మరియు ఉన్న వాటిలో సవరణలను పారదర్శకంగా చేపట్టాలని నార్కట్‌పల్లి తహశిల్దార్ వెంకటేశ్వర్ రావు అన్నారు.శనివారం మడంలంలోని చెర్వుగట్టు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఒక్క రోజు ఓటర్ల జాబితాలో సవరణ కార్యక్రమం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి సిబ్బందితో ఆయన మాట్లాడారు.ప్రతి ఒటరు తమ ఓటరు కార్డులోని వివరాలను సరిచేసుకోవడంతో పాటు, నూతనంగా ఓటు హక్కుకు నమోదు చేసుకునే వాళ్ళు కూడా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.కార్యక్రమ ఏర్పాట్లు మరియు నిర్వహిస్తున్న తీరు పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బూత్ స్థాయి సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ అందరికీ అందేలా చూడండి

**నార్కట్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేరకు రైతులకు రుణమాఫీ అందరికీ అందేలా చూడాలని, అదేవిధంగా నార్కట్‌పల్లి మండల అభివృద్ధికి సహకరించాలని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య కోరారు.శనివారం రాష్ట్ర వ్యవసాయ, సహకార మరియు జౌళిశాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంలను మర్యాద పూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించి మాట్లాడారు.ఆయన వెంట నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి,జెరిపోతుల భరత్, కిట్టు తదితరులు ఉన్నారు.

## టిబి వ్యాధిపట్ల జాగ్రత్తగా ఉండాలి

**మర్రిగూడ,9నవంబర్,ప్రభాతవార్త:**

టిబి వ్యాధిపట్ల జాగ్రత్తగా ఉండాలని టిబి నోడల్ అధికారి జె.ప్రేమ్‌కుమార్ అన్నారు.శనివారం మర్రిగూడ మండలంలోని కొట్టాల గ్రామపంచాయతీ పరిధిలో టిబి నోడల్ అధికారి జె.ప్రేమ్‌కుమార్ ,ఎస్టీఎస్ సైదులు ఆధ్వర్యంలో టిబి క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా టిబి వ్యాధి వాప్తి,నివారణ,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధి సోకినవారు దగ్గినప్పుడు,తుమ్మినప్పుడు వచ్చే తుంపర్ల ద్వారా బ్యాక్టీరియా ఇతరులకు సోకుతుందని,ముఖ్యంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుందని,ఇతరభాగాలకు కూడా వ్యాపిస్తుందని తెలిపారు.ఆకలి మందగించడం,బరువుతగ్గడం ,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి ,తలనొప్పి వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు.ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఇచ్చే మందులను వినియోగించుకోవాలని తెలిపారు.తగిన జాగ్రత్తలు తీసుకుని టిబి రహిత మండలంగా చేయడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.ప్రశాంతి, హెచ్‌వి అమృతమ్మ,ఎఎన్ఎం అరుణమేరి, ఆశ,దుర్గమ్మ పాల్గొన్నారు.

## అయ్యప్పమాలాధరులకు అన్నదానం

**నార్కట్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త**



మండలంలోని అయ్యప్పమాలాధరులకు గురుస్వామి మట్టిపల్లి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యం అన్నదానం కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతలు వీసం బాలరాజు, సీతారాములమ్మ, రమణల దాతృత్వంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో దాదాపు 200కు పైగా మాలాధరులకు మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేశారు.దాతలకు ఆ అయ్యప్ప కరుణాకటాక్షాలు కలగాలని మాలాధరులు ఆశీర్వదించారు.ప్రతినిత్యం కొనసాగే అన్నదాన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలను అందిచాలని ఈ సందర్భంగా యాదగిరి గురుస్వామి కోరారు.200 మంది మాలాధరులకు ఒక్కపూట భిక్షకు రూ.5000 అందించినా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో నాగరాజు, స్థానికులు దోసపాటి ప్రసాద్, విష్ణుమూర్తి, రఘు, బండారు శ్రీనివాసులు, అమరవాది రాములు, ఐతరాజు రమేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అఖిల్ నందన్

చిట్యాల, నవంబర్ 9 ప్రభాతవార్త :
స్థానిక గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కట్ట అఖిల్ నందన్ తెలంగాణ రాష్ట్ర 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్ 17 బాలుర హాకీ విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి నల్గొండ జట్టు తరఫున రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచాడు. పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అఖిల్ నందన్ జిల్లా స్థాయి నుంచి తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా



ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో పోల గోవర్ధన్, గంగపూరం రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.




## మానవ హక్కుల వేదిక జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 9:
నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రాంగణంలో రేపు అనగా ఆదివారం నాడు సాయంత్రం 5 గంటలకు మానవ హక్కుల వేదిక జిల్లా 10 వ మహాసభలను నిర్వహిస్తున్నామని ఈ సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర బాధ్యులు జి మోహన్ కోరారు. అందుకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ మహాసభలకు పర్యావరణ శాస్త్రవేత్త బాబురావు, స్ తిరుపతి బీళినీ రాష్ట్ర ప్రధాన కారదర్శి, హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ మహాసభలలో దేశం రాష్ట్రంలో ప్రజల స్థితిగతులు, రాజకీయ పార్టీలు, పర్యావరణ పరిస్థితులు తదితర అంశాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ఈ సభలకు ప్రజాస్వామ్యకవాదులు ప్రజలందరూ కూడా హాజరు కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు చింతమల్ల గురుజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి వీరస్వామి, అద్దంకి దశరథ, జి ఎస్ ఎన్ ప్రసాద్, శెట్టిపల్లి కాశీరాం పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 9
కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన అడ్వకేట్ బొబ్బలి నర్సింహారెడ్డి సరోజని గారు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగ వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

# ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం

రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యులు మరికంటి భవాని
తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో
ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, శిక్షణ సదస్సు

మర్రిగూడ, 9నవంబర్, ప్రభాతవార్త:
ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తే ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యులు మరికంటి భవాని అన్నారు. మర్రిగూడ మండల రైతులకు ప్రకృతి వ్యవసాయంపై తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టిడిఎఫ్) అవగాహన, శిక్షణ శిభిరాన్ని టిడిఎఫ్‌ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్‌రెడ్డి, జనరల్ జనరల్ సెక్రటరీ వినీల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వట్టిపల్లి ఎక్స్ రోడ్‌వద్ద గల భారతి గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. టిడిఎఫ్-జైకిసాన్ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి రైతులు, వినియోగదారుల ప్రయోజనాల కోసం " మన విత్తనాలు, మన పంటలు, మన ఆరోగ్యం అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ వ్యవసాయ సంఘం మెంబర్ మారకంటి భవాని మాట్లాడుతూ టిడిఎఫ్-జైకిసాన్ ప్రాజెక్టును అభినందించారు. ప్రకృతి వ్యవసాయంలో అనుభవం కలిగిన నిష్ణాతులైన ప్రకృతి వ్యవసాయదారులైన ప్రసాద్‌రెడ్డి, బైరెడ్డి నరేష్‌రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ నరసింహారెడ్డి, ఇందిరా, పార్టీ నరేందర్‌రెడ్డి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇచ్చారు. అదేవిదంగా ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలి, ఈ వ్యవసాయంవల్ల వచ్చేలాభాలేంటి తదితర విషయాలపై రైతులకు ఆధునిక పద్ధతుల ద్వారా వివరించారు. యువతరం కూడా ముందుకు వచ్చి వ్యవసాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతులకు ఉచితంగా సేంద్రీయ ఎరువులు అందజేసిన విశ్వ అగ్రోటెక్ కంపెనీ సీఈవో బైరి సుభాష్‌కు, కంపెనీ సేల్స్ అండ్ వైస్ ప్రెసిడెంట్ గారిన రాజుకు టిడిఎఫ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంఘం సభ్యులు, టిడిఎఫ్ యూఎస్ఏ అధ్యక్షులు శ్రీనివాస్ మణికొండ మాట్లాడుతూరైతుల ఆర్థికాభివృద్ధి, వినియోగదారుల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతపై ఆయన ప్రసంగించారు. కెమికల్స్, పరుగుల మందుల వాడకం ప్రమాదకర స్థాయిలో పెరిగి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం 3వ స్థానంలో ఉందని, ఇక్కడ ప్రతి హెక్టారుకు సుమారు 9వందల కిలోల పురుగుల మందులు వాడుతున్నారని, ఇది ప్రమాదక పరిస్థితి అని ఆయన ఆంధోళన వ్యక్తం చేశారు. అమెరికాలో వ్యవసాయం చేసే పద్దతిని ఈ సందర్భంగా శ్రీనివాస్ వివరించారు. టిడిఎఫ్ ఇండియా అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి మన విత్తనాలు, మన పంటలు ,మన ఆరోగ్యం అనే నినాదంతో టిడిఎఫ్ అనేక కార్యక్రమాలు రూపొందిస్తుందని తెలిపారు. విపరీతంగా రసాయనిక మందులు వాడటం వల్ల పంటలు పండించే రైతులకు ,ఆహారాన్ని తీసుకునే ప్రజల ఆరోగ్యానికి భవిష్యత్తులో తీవ్రమైన ప్రమాదంగా మారుతుందని, వాటినుంచి బయటపడి ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లే ప్రయత్నాలు చేయాలన్నారు. ముఖ్యంగా యువత ముందుకువచ్చి వ్యవసాయం చేయాలని కోరారు. ఈ శిక్షణ శిభిరంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఉత్తమ రైతులతో శిక్షణ శిభిరం నిర్వహించారు. ఆధునిక పద్ధతిలో ఎల్ఈడి స్క్రీల్‌పై వీడియో రూపంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలి, ఎందుకు చేయాలి, దాని వల్ల లాభాలు తదితర విషయాలను ఉత్తమ రైతులు వివరించారు. రసాయనిక మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం ఏవిదంగా చేయాలో తెలిపారు. పెట్టుబడి లేకుండా ప్రకృతి వ్యవసాయం గురించి ఉత్తమ రైతులు పలు విషయాలను పంచుకున్నారు. ఈ శిక్షణ శిభిరానికి వచ్చిన రైతులకు స్వదేశీ సహజ ఆహార పదార్థాలతో అన్న సంతర్పణ భోజనాన్ని అందించారు. ప్రకృతి వ్యవసాయం చేయాలనుకుంటున్న అభ్యుదయ రైతులకు సేంద్రీయ ఎరువుల బ్యాగ్, కిట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉత్పత్తులు, రైతులకు సంబందించిన వివిద రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 500మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ రావుల విద్యాసాగర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్, మర్రిగూడ వ్యవసాయ అధికారిణి హేమలత, ఆయా గ్రామాలకు సంబందించిన రైతులు పాల్గొన్నారు.



## దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్



నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 9:
ఈరోజు నకిరేకల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొబ్బిలి నరసింహారెడ్డి గారు వారి సతీమణి బొబ్బలి సరోజిని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చందగా వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించి వారిని స్మరించుకుంటూ మీడియాతో మాట్లాడిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ఓవర్ స్పీడ్ తో కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టిన మడుగులపల్లి ఎంపీపీ కారు

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 9 నల్లగొండ :



జిల్లా. నకిరేకల్ పట్టణంలో. రాత్రి 10 గంటల సమయంలో ఓవర్ స్పీడ్ తో కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టిన మాడుగుల పల్లి ఎంపీపీ కారు కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలు నల్గొండ హాస్పిటల్ కి తరలింపు.

## పలు శుభకార్య కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ ప్రభాత వార్త నవంబర్ 9 :
నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని చీమలగడ్డ ప్రాంతానికి చెందిన నకిరేకంటి సందీప్ కుమారుడి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన వేముల వీరేశం మరియు నకిరేకల్ పట్టణానికి చెందిన చౌవుగోని మల్లయ్య కుమారుడి వివాహానికి కందగట్ల శ్రీనివాస్ కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బోల వెంకటరెడ్డి గాజుల సుకన్య శ్రీనివాస్ నాగులవంచ వెంకటేశ్వరరావు గాయగోని కొండయ్య నరేందర్ చెవుగోని సైదులు గౌడ్ వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన సీఈవో

పర్వతగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త
మండలంలోని అన్నారం గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను జిల్లాపరిషత్ సీఈవో రామ్‌రెడ్డి, సీపీవో గోవిందరాజన్‌లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఎన్యూమరేటర్లు ప్రతి రోజు 10 నుండి 15 ఇళ్లు సర్వే చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఇంటికి సర్వే చేయాలని ఆదేశించారు. అలాగే మడల ప్రత్యేకాధికారి నీరజ రావూరు గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామ్‌రెడ్డి, సీపీవో గోవిందరాజన్, మండల ప్రత్యేకాధికారి నీరజ, ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్, ఆయా గ్రామాల ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేకు పూర్తి స్థాయిలో ప్రణాళికలు సిద్ధం : కలెక్టర్

*చిలుకూరు, నవంబర్ 9 (ప్రభాతవార్త) :*

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైనదని సర్వేకు పూర్తి స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శనివారం చిలుకూరులో జరుగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 2698 మంది ఎన్యూరేటర్లు సర్వేలో పాల్గొన్నారని, వారం రోజుల్లో సర్వే పూర్తి చేసి డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎన్యూమరేటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని తెలిపారు.ప్రధానంగా శని,ఆదివారాల్లో వివిధ పనుల నిమిత్తం ఉద్యోగాలు చేసేవాళ్లందరు ఇంటి వద్ద ఉంటారు కావునా ఈ రెండు రోజులు సర్వేను సమర్ధవంతంగా ప్రణాళిక ప్రకారం ముమ్మరంగా చేయాలని సూచించారు. నిబంధనల మేరకు ఏలాంటి పొరపాట్లు జరగకుండా సర్వేను పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు జూచించారు. అనంతరం హైస్కూలులో



ఓటర్ల నమోదు కోసం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ ధృవకుమార్, ఎంపిడివో గిరిబాబు, ఎంపివో జగదీష్, ఆర్ఐ మంత్రప్రగడ సీతయ్య, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కార్యదర్శి శరీఫ్‌ద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం కోసం తల్లితండ్రుల ఎదురుచూపు

## దాతలు ఆదుకోవాలని విన్నపం వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న చిన్నారి

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్9,ప్రభాతవార్త :*

ప్రభాతవార్త: తమ చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం చేసి, ప్రాణాలను కాపాడండి అని తల్లిదండ్రులు దాతల సాయం కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే హుజూర్‌నగర్ మండలం లక్కవరం గ్రామానికి చెందిన బాడిశ వీరేష్ మోనిక దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు అందులో చిన్నపాప అయిన సాన్వి (22 నెలలు) కి ఈ నెల మొదటి తేదీన అనారోగ్యం పాలైంది బారినపడింది.చికిత్స కోసం పాప తల్లిదండ్రులు హుజూర్ నగర్ లోని ఆస్పత్రికి తీసుకువెళ్ళారు . పరీక్షలు చేసిన డాక్టర్ లు డెంగ్యూ జ్వరం వచ్చిందని పరిస్తితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తీసుకెళ్లాలని డాక్టర్ సూచించారు. దీంతో హుటాహుటిన హైదరాబాదు రెయిన్ బో పిల్లల ఆసుపత్రిలో చేర్పించారు .అక్కడ పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు డెంగ్యూ తో పాటు న్యుమోనియా సోకిందని , ఆర్గాన్స్ అన్నీ దెబ్బ తిన్నాయని తేల్చారు . పాప వెంటిలేటర్ పై చికిత్స కు అందిస్తున్నారని అందుకు రోజుకు రు 2 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు . గ్రామంలో ఫోటోగ్రాఫర్ గా పనిచేసుకుని జీవించే తాము అంత ఖర్చుపెట్టలేక తమ పాపని బతికించుకునేందుకు ఆ తల్లి తండ్రుల పడే బాధ అంతా ఇంతా కాదు . ఐదు రోజులకే దాదాపు రూ పది లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని అందుకు తెలిసిన వారి



దగ్గర అప్పు తెచ్చి వైద్యం చేయించామని తల్లిదండ్రులు తెలిపారు. చికిత్స కు మరో40 లక్షల దాకా ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారని తాము అంత ఆర్థిక స్తోమత లో లేమని చిన్నారి తండ్రి వాపోయారు . తమ చిన్నారిని బ్రతికించుకొనేందుకు ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నామన్నారు . దాతలు తమకు తోచిన సహాయం చేసి తమ చిన్నారిని కాపాడాలని సహాయం చేయదలిచిన వారు 9553389934 నంబర్ కు ఫోన్ పే , గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం అందించాలని పాప తల్లి దండ్రులు కోరుతున్నారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర

*హుజూర్ నగర్ టౌన్, (ప్రభాతవార్త,నవంబర్ 9*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేలో పంచాయతీ కార్యదర్శులే కీలక పాత్ర పోషిస్తున్నారని పంచాయితీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు పిడమర్తి ఇంద్రబాబు అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామాలలో హౌస్ లిస్టింగ్లో అన్ని కుటుంబాలు నమోదయ్యేలా చూస్తుకుంటూ ఒకపక్క ఎన్యుమరేటర్ గా విధులు నిర్వహిస్తూ మిగతా ఎన్యూమరేటర్లకు గ్రామ పరిస్థితిలపై సమగ్ర సమాచారం అందిస్తూ సర్వే కి సహకరించడంలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శుల ఫోరం తరపున పిలుపునిచ్చారు



# టెండర్ల లో దక్కిన షాపులను కేటాయించాలి

*మిర్యాలగూడ, నవంబర్ 9 (ప్రభాతవార్త*

సమస్య పరిష్కారం కావడం లేదంటూ... శనివారం నిరుద్యోగులు కొందరు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్), సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంబటి వీర హనుమాన్,పందిరి అజయ్, కంట మని రాజశేఖర్ లు మాట్లాడుతూ ఉద్యోగాలు లేకపోయినా స్వయం ఉపాధి పొందేందుకు ఆరేళ్ల క్రితం ఎన్ టి ఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ కు అధికారులు నిర్వహించిన వేలంపాటలో 25 వేల చొప్పున డిపాజిట్ చేసి 35 మంది నిరుద్యోగులు షాపులు దక్కించుకున్నప్పటికీ....ఆరేళ్లు గడిచిన నేటి వరకు తమకు షాపులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 25 వేల చొప్పున తమ డిపాజిట్ డబ్బులు వారి వద్ద ఉండిపోగా టెండర్లలో 35 షాపుల పేరిట 1. 40 కోట్లు చెల్లించేది ఉందన్నారు. ఆ మొత్తం చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్న షాపులు కేటాయించట్లేదన్నారు. గడిచిన ఆరేళ్లుగా మున్సిపల్ అధికారుల వద్దకు వెళ్తున్న స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయించబడ్డాయన్న నాటినుండి ప్రస్తుతం తాముంటున్న షాపు యజమానులు ఇష్టారాజ్యంగా లక్షల రూపాయల కిరాయి లు పెంచుతున్నారని, ఇదేమిటని ప్రశ్నిస్తే ఇష్టముంటే ఉండండి లేదంటే ఖాళీ చేయమంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ తమ సమస్యను పరిష్కరించాలని, కోరారు. అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామంటూ ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ లు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పున్న శ్రీనివాస్, వెంకటేష్, అక్బర్, ప్రసాద్, రాంబాబు కిషోర్ తదితరులు పాల్గొన్నారు



# సర్వే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

*చింతలపాలెం(ప్రభాతవార్త :*



.సర్వే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్స్, సూపర్ వైజర్ లకు అవగాహన సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కులం అంశాలపై సర్వే చేపట్టాలన్నారు. ప్రతి ఇంటిలోని కుటుంబాల వివరాలను నమోదు చేయాలని, ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టవద్దని సూచించారు. అనంతరం సర్వేలో పాల్గొనే సిబ్బందికి కిట్లను అందించారు..కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి ,మండల స్థాయిఅధికారులు, టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# అసంఘటిత రంగ కార్మికుల కు వేతన చట్టం చేయటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్9, (ప్రభాతవార్త:*



అసంఘటిత రంగ కార్మికుల సమగ్ర వేతన చట్టం చేయటంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని టి ఎన్ టి యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విమర్శించారు . శనివారం మండలంలోని వేపల సింగారం రామాలయం గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామీణ హమాలీల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ని ఎగుమతి దిగుమతి హమాలీల కూలీ, కాంటా కూలీ రేట్లు, ఇతర అలవెన్సు పెంచాలని అన్నారు. నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా మండలం లోని ధాన్యం వ్యాపారులు, రైతులు హమాలీల కూలీ రేట్లు పెంచాలని ఆయన కోరారు. ఇళ్ళు లేని హమాలీలకి డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి కొండలు, మల్లయ్య, బ్రహ్మం ,రవి ,పురుషోత్తం పాల్గొన్నారు

# సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తూ తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలి.

## .జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు..నూతనకల్..

*నవంబర్ 9 (ప్రభాతవార్త..*



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించడంతోపాటు ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్త వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు సర్వే ఎన్యుమరేటర్లకు. సూపర్వైజర్లకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ,కుల సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్త వహించాలని, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించడంతోపాటు, సర్వే పత్రంలోని ఆయా వివరాలకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలి

**- కులగణన నమోదులో తప్పులు దొర్లకుండా చూడాలి**

**- స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం వినియోగించుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 9 (ప్రభాతవార్త):*

ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సక్రమంగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని 18వ వార్డ్‌లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేతోపాటు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన ఆకస్మికంగా వచ్చి పరిశీలి ంచారు. తెలంగాణ ప్రభుత ్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబసర్వేను ఎను ్యమరేటర్లు అన్ని వివరాలు తప్పులు దొర్లకుండా పూర్తి చేయాలని అన్నా రు. సర్వే నిర్వహిస్తున్న ప్రాంతంలో గృహస్థులతో మాట్లా డి సర్వే వివరాలను అడిగి నమోదు చేసేలా ఎన్యుమరేటర్‌కు సహకరించారు. సర్వే ్యకు సంబంధించి శిక్ష ణలో తెలిపిన విధంగా సమాచార నమోదు ప్ర క్రియ పూర్తి చేసి అనంతరం రికార్డులను భద్రపరచాలని తెలిపారు. అలాగే జిల్లాలో ఓటర్ నమోదు విషయంలో స్పె షల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం జరుగుతుందని అర్హులైన



ప్రతి ఒక ్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. అలాగే మార్పులు, చేర్పుల కోసం పోలింగ్ కేంద్రాల వారీగా బిఎల్‌వోల వద ్ద అందుకు సంబంధించిన దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రతి బిఎల్‌వో దగ్గర 9, 10 తేదీల్లో అప్లికేషన్లు పొంది ఓటర్‌కు సంబంధించిన మార్పు ్లు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జు నరెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, ఎన్యుమరేటర్ జి.శివకుమారి, సూపర్‌వైజర్ సారెడ్డి పద్మ, సిబ ్బంది పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

*భూదాన్‌పోచంపల్లి, (ప్రభాతవార్త :*



నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోనిగౌస్ కొండ లోని ఐ.కె.పి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు.కొనుగోలు కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో 17 శాతం తేమ తక్కువగా ఉండే విధంగా చూడాలన్నారు మాట్లాడుతూ



ఆలస్యం లేకుండా ధాన్యం కొనుగోలు ఎప్పటికప్పుడు జరపాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టి తరలించాలన్నారు. రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతులలో జాప్యం లేకుండా చూడాలని రైస్ మిల్లర్ల కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పి ఏ సి ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి.**

*.నూతనకల్.. నవంబర్ 9 (ప్రభాతవార్త..*

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని పి ఎ సి ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని టిక్యతండలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుత ందని,రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు



నాగం సుధాకర్ రెడ్డి, సీసీ సరస్వతి,నాయకులు లావుడ్య సజ్జన్ నాయక్, నరసింహ నాయక్,బద్దం ప్రశాంత్ రెడ్డి,కొనుగోలు కేంద్రం నిర్వాహ కులు,రైతులు తదితరులు పాల్గొన్నారు

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి తాసిల్దార్ అమిన్ సింగ్

*మద్దిరాల/ నవంబర్ 9: (ప్రభాత వార్త :*



సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ అమన్ సింగ్ అన్నారు. శనివారం తాసిల్దార్ కార్యాలయంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్త వహించాలని అన్యూమేటర్లకు సూపర్వైజర్లకు సూచించారు. కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు స్వీకరించి సర్వే పత్రములో ఆయా వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి,అ ఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు చేసుకోవాలి.

*సూర్యాపేట నవంబర్09 (ప్రభాతవార్త :*

పట్టణ పరిధిలోని 44వ వార్డు లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ రాంబాబు.పరిశీలించి ఓటర్లు చిరునామా మార్పు, జాబితా లో ఇంటి పేరు, ఇతర సవరణ లు మరియు 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటరు గా నమోదు చేసుకోవచ్చుని తెలిపారు, ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుచూ , నవంబర్ 9 మరియు 10 తారీకు లలో స్థానిక సిద్ధార్థ స్కూల్ అందుబాటులో ఉంటారని,ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన ఇట్టి అవకాశాన్ని వార్డు ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.. వేణుమాధవ్, లీలీవీ శ్రీనివాస్ రెడ్డి,శ్రీ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ కపిల్స్ లు పద్మ, శ్యామల మరియు వార్డు ప్రతినిధులు ఇస్రార్ భాయ్, నరేంద్రుని శ్రీధర్, మన్సూర్ భాయ్ పాల్గొన్నారు

# భువనగిరి వార్త



## కాలుష్యరహిత పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి

*అడ్డగూడూరు, (ప్రభాత వార్త:*



కాలుష్యరహిత పరిశ్రమలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం నూతన పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసేందుకు మండల పరిధిలోని డీ.రేపాక రెవెన్యూ శివారులో సర్వేనంబర్ 165లో భూమిని పలు కంపెనీల సభ్యులతో కలిసి పరిశీలించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య, నాయకులు ఇటికాల చిరంజీవి, సాంగు సురేందర్ రెడ్డి, లింగాల నర్సి రెడ్డి, బాలెంల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి హోటల్ యజమానిని సన్మానించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

*యాదగిరిగుట్ట ,నవంబర్ 9 (ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ముఖ్యమంత్రి బందోబస్తు సందర్భంగా హైదరాబాద్ నుండి వచ్చిన ట్రాఫిక్ సిబ్బందికి మంచి భోజనం అందించినందుకు గాయత్రి హోటల్ యజమాని ఎర్రగుంట్ల వెంకటేశంకు శనివారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణ ధన్యవాదాలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ రాజు, ఎర్రగుంట్ల రాజేష్ ,ట్రాఫిక్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీశుని సేవలో హైకోర్టు న్యాయమూర్తి పుల్లా కార్తీక్

*యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం రాష్ట్ర ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కర్‌రావు ఆధ్వర్యంలో దర్శన ఏర్పాట్లను గావించారు. దర్శనానంతరం వేదమంత్రాలతో వేదాశీర్వచనం నిర్వహించారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి భాస్కరరావు స్వామి వారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు.



# ఘనంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

*మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో శనివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ కమిటి చైర్మన్ దైద సంజీవరెడ్డిమాట్లాడుతూ కార్తీక మాసం విశిష్ఠతను తెలియజేశారు. కార్తీక మాసంలో శివకేశవుల ఆరాధనకు ఎంతో పవిత్రమైందన్నారు. భక్తులకోరికలు తీర్చేందుకు వారు భూలోకానికి వస్తారని, హిందూ బంధువులకు ఈ మాసం ఎంతో పవిత్రమైందన్నారు. సత్యనారాయణస్వామివ్రతాన్ని దేవాలయంలో చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా 50 జంటలు వ్రతంలో పాల్గొన్నారు. వారికి వారి కుటుంబానికిభగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, గ్రామ ప్రజలు అయురారోగ్యాలతో, పాడి పంటలతో విలసిల్లుతారన్నారు.



అనంతరం అలయపూజారులు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి సభ్యులు జొన్నలగడ్డ రంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నూకల జగదీశ్వర్‌రెడ్డి,చెన్నూరు గిరిధర్‌రావు బొంగరాల మట్టయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*త్రిపురారం ప్రభాతవార్త:*

వృత్తిదారులను ప్రోత్సహించడంలో భాగంగా మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెద్దదేవులపల్లి చెరువులో జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు వెంకటనారాయణ తో కలిసి చేపలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తించబడిన చెరువులలో మత్స్య సహకార సంఘ సభ్యుల సంక్షేమం కొరకు చే ప పిల్లల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అదే విధంగా అన్నారం, కంపాలపల్లి గ్రామాలలో సైతం 3,40,000 చే ప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ



చైర్మన్ అంకత సత్యం, మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ము డీ మాళ్ళ బుచ్చిరెడ్డి,ధనావత్ భాస్కర్ నాయక్, నరేందర్, అంబటి రాము, నగేష్ యాదవ్, సోమయ్య, వెంకటరెడ్డి, జిల్లా మత్స్య శాఖ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, సిబ్బంది రాజేష్ గౌడ్ మధు తదితరులున్నారు

# చిన్నారులకు బాలింతలకుపోషకారాన్ని అందించాలి

*వేములపల్లి ప్రభాతవార్త నవంబర్ 9*

అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు బాలింతలు గర్భిణీలకు నాణ్యమైన పోష్టుగ్రహారాన్ని అందించాలని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు శనివారం మండల కేంద్రాల్లోని అంగన్వాడి కేంద్రాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చిన్నారులు కేంద్రాలకు వచ్చేలా చూడాలన్నారు కేంద్రాలకు వచ్చే చిన్నారులను పూర్వ పాఠశాల విద్యకు సన్ షెడ్యూల్ అయ్యేలా చూడాలన్నారు గర్భిణీ బాలింతలకు నిత్యం వైద్య పరీక్షలు చేయించుకునేలా చూడడంతో పాటు రక్తహీనత ఉన్న వారిని గుర్తించి తగిన పౌరుషోకాహారం తీసుకునేలా సూచించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కోటేశ్వరి



ఎంపీడీవో శారదా దేవి ఆర్ఎస్ స్పందన అంగన్వాడీ టీచర్లు రజిత శోభారాణి జయమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు

# బంగారు ఆభరణాల కోసం వృద్ధురాలని హత్య చేసిన దుండగులు

*ప్రభాతవార్త నవంబర్ 9:*

బంగారు ఆభరణాల కోసం వృద్ధురాలని హత్య చేసిన సంఘటన మండలంలోని మంగాపురం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు శనివారం తెలిపిన వివరాల ప్రకారం

దుర్గయ్య సాయంత్రం పొలం పనులు ముగించుకొని ఇంటికి వచ్చేవరకు లక్ష్మమ్మ ఇంటి వరండాలో పడి ఉంది దీంతో పక్కవారికి పిలిచి చూడగా మృతి చెందినట్లు గుర్తించారు కొద్దిసేపటికి లక్ష్మమ్మ చెవుల వైపు చూడగా చెవులకు రక్తపు మరకలు ఉండడంతో మెడ మరో చెవి వైపు చూడగా మెడలోని నల్లపూసల గొలుసు చెవి దిద్దులు కమ్మలు లేకపోవడంతో ఎవరో తమ ఇంటికి వచ్చి తన తల్లి లక్ష్మి మనం హత్య చేసి బంగారు ఆభరణాలను అపహరించినట్లు నిర్ధారించుకొని గ్రామస్తుల సహాయంతో వేములపల్లి ఎస్సై వెంకటేశంకు సమాచారం అందించారు దీంతో ఎస్ఐ వెంకటేశం ఉన్న అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా ఎస్పీ ఆదేశాల

మేరకు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సిఐ వీరబాబు ఎస్ఐ వెంకటేశం క్లూస్ టీం డాగ్ స్క్వేర్ తో కలిసి రాత్రి సంఘటన స్థలానికి చేరుకొని లక్ష్మమ్మ మృతదేహాన్ని పరిశీలించగా చెవి చివర కట్టాయి ఉండగా శరీరంపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో ఇంటి సమీపంలో



వెతకగా ఇంటి గేటు సమీపంలో ఒక చెవిదిద్దు పడి ఉండడాన్ని గుర్తించారు. దీంతో ఎవరో దుండగులు లక్ష్మమ్మను హత్య చేసి ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలి కొడుకు దుర్గయ్య ఫిర్యాదు మేరకు సీఐ వీరబాబు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ దావకానకు తరలించారు.

## సమగ్ర కుటుంబ సర్వే కు అందరూ సహకరించాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ కుల గణన సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. సర్వేలో భాగంగా శనివారం మండలంలోని 10 మంది సూపర్వైజర్ల పర్యవేక్షణలో 114 మంది ఎన్యు మరేటర్లు13,272 ఇండ్ల ఇంటింటి సర్వే ను ప్రారంభించగా ప్రారంభం రోజు 472 గృహాలను సందర్శించి సమాచారం సేకరించినట్లు తెలిపారు. గణకులు ప్రతి ఇంటికి వెళ్లిన సందర్భంలో ప్రజలు పూర్తి వివరాలతో, వాస్తవాలతో కూడిన సమాచారాన్ని అందించి సర్వేకు సహకరించాలన్నారు. సర్వేలో ఎలాంటి పొరపాటు లేకుండా పాదరసంగా నిర్వహించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సర్వే పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదన్నారు






## పారదర్శక సర్వే నిర్వహణకు సహకరించాలి

**గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి**

*మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ కుల గణన కుటుంబ సమగ్ర సర్వేకుఅందరూ సహకరించాలని సూపర్‌వైజర్ గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి అన్నారు. సర్వేలో భాగంగా శనివారం పట్టణ ంలోని 35వ వార్డు గాంధీనగర్‌లో నిర్వహించిన ఇంటింటి సర్వేలో ఆయన



పాల్గొని ఎన్యుమరేటర్ల సమగ్ర సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ పరిధిలోని అన్ని ఈబిలలో ముందుగా నిర్దేశించిన మేరకు స్టిక్కరింగ్ ప్రకారం గణకులు ప్రతి ఇంటిని సందర్శించి సమగ్ర సమాచారం సేకరించాలని, సమాచార సేకరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రభుత్వం మార్గదర్శకాలమేరకు సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు రాజేశ్వరి, భారతి, సైదమ్మ, రమణ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పోలీసుల దాడి హేయమైన చర్య

**-ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి**

*మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త*

హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోనితన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితబంధు లబ్దిదారులకు రెండో విడత ఆర్థిక సాయం చేయాలని అడిగితే ఎమ్మెల్యే అని చూడకుండా పోలీసులు విచక్షణారహితంగా దాడి



చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడం సరైంది కాదన్నారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతున్న ప్రభుత్వం పోలీసులతో దాడి చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దాడికి పాల్పడిన పోలీసులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పోలీసులు అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలందరిని వెంటనే విడుదల చేయాలన్నారు.

## వివరాలను సమగ్రంగా నమోదు చేయాలి

**తహశీల్దార్ హరిబాబు**

*మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త*

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు అన్నారు.మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో జరుగుతున్న కులగణనను మిర్యాలగూడ ఏడి దేవ్‌సింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పట్ల ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని, ఎన్యూమరేటర్లు వివరాలను సక్రమంగానమోదు చేయాలని కోరారు. కుటుంబ వివరాలను ఎక్కడ ఉన్న అక్కడే తెలియజేయవచ్చన్నారు. వారి వెంట మిర్యాలగూడ ఎంపిఓ మాతంగి రమేష్‌లున్నారు.



# కార్తీక మాసంలో స్పెషల్ బస్సులు

## సూర్యాపేట డిఎం.

*తిరుమలగిరి నవంబర్ 8 ప్రభాతవార్త*

కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సోమవారం పంచారామ దర్శనం కోసం సూర్యాపేట డిపో నుండి ప్రత్యేక బస్సు ను ఏర్పాటు చేస్తున్నామని డిఎం సురేందర్ తెలిపారు శనివారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలో పంచరామంపై ఆర్టీసీ వారు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రయాణికులతో మాట్లాడారు ప్రతి ఆదివారం సూర్యాపేట డిపో నుండి బస్సు బయలుదేరి సోమవారం ఉదయం నుండి రాత్రి 12 గంటల వరకు అమరావతి భీమవరం పాలకొల్లు ద్రాక్షారామం సామర్లకోట ప్రాంతాలలో ప్రయాణికులకు దర్శనం చేయించుకుని మంగళవారం తెల్లవారుజామున సూర్యాపేట డిపోలో వదిలేస్తామని ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని ప్రయాణికులు



వినియోగించుకొని ఆర్టీసీ బలోపేతానికి సహకరించాలని ఆయన కోరారు ఇదే కాకుండా శబరిమల కు వెళ్లే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక ప్యాకేజీ తో ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు ఇట్టి అవకాశాన్ని అయ్యప్ప స్వాములు ఇతర ప్రయాణికులు ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు ఆయన వెంట సిఐ సైదులు ఆర్గనైజింగ్ డి యర్ కుమార్ డీజీ రజిత. శ్రీనివాస్ యాకోబు రెడ్డి ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త

# ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

## మున్సిపాలిటీ కమిషనర్.

*సూర్యాపేట నవంబర్ 09 ప్రభాతవార్త:*

పట్టణ ప్రజలు సమగ్ర సర్వేకు ప్రజలు అందరూ సహకరించాలని పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాను సారం పట్టణంలో సామాజిక,ఆర్థిక,విద్యా ,ఉపాధి,రాజకీయ,కుల సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించు చున్నందున మీ ఇంటికి వొచ్చే ఎన్యుమరేటర్లకుపూర్తి సమాచారం ఇచ్చుటకు గాను ఆధార్ ,రేషన్ కార్డు జిరాక్స్ లు అందుబాటులో వుంచు కొని వారు అడిగే ప్రశ్నలకు సమాధానము ఇచ్చి సహకరించ గలరు అన్ని తెలిపారు

# అన్నారం లో సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్

*తుంగతుర్తి,నవంబర్ 9, ప్రభాతవార్త*

ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి సమీపంలోని ఇళ్ల వద్దకు సిబ్బందితో కలిసి వెళ్లి సర్వే స్టిక్కర్లను అతికించి స్థానిక ప్రజలకు పలు ప్రశ్నలు వేసి కుటుంబ వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీ కులగనన చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందని అన్నారు వరంగల్ డిక్లరేషన్ సభలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించడంతో తుంగతుర్తి నియోజకవర్గానికి 400 కోట్ల రుణమాఫీ జరిగిందని ఆ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇచ్చి తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు



అందాలంటే సర్వేకు ప్రతి ఒక్కరూ వాస్తవాలు చెప్పి సర్వేకు సహకరించాలని అన్నారు ఈనెల 31 వ తారీకు లోపలనే సర్వేను కంప్లీట్ చేయాలని అధికారులను కోరారు కార్యక్రమంలో తహసిల్దార్ దయానంద్ ,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న, గ్రామ కార్యదర్శి దుండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్ట గడుపుల అనుక్, ప్రవీణ్ రెడ్డి, పెద్దబోయిన అజయ్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, చింతకుంట్ల బాబు,దాసరి శ్రీను, కొండ రాజు, కొండ గడుపుల నాగయ్య తడకమల్ల రమేష్,కొమ్ము జోహార్, అంగన్వాడి టీచర్లు, ఎనిమిరేటర్లు పాల్గొన్నారు

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డి ఆర్ డి ఓ



*.తిరుమలగిరి నవంబరు 9 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలం లోని మామిడాల ఐకేపీ దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఆర్ డి ఓ అప్పారావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు,కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, ధాన్యం తాలు లేకుండా తూర్పాల పట్టే మిషన్ లో పోసి శుభ్రం చేయాలని,దొడ్డురకం ధాన్యం తేమ శాతం 17 శాతం మించకుండా ఉండాలని తెలిపారు.నిర్వకులు సిబ్బందికి సీరియల్ రిజిస్టర్, తేమ శాతం రికార్డు సరిగా నిర్వహించాలని చెప్పారు. నాణ్యత ప్రమాణాలు అతిక్రమించకూడదని సూచించారు. ఈ కార్యక్రమం లో మార్కెటింగ్ డిపిఎం ఆంజనేయులు, ఏపీఎం మధుసూదన్, సీసీ విజయలక్ష్మి, ఏ ఈ ఓ,ఐకేపీ సిబ్బంది కొనుగోలు కమిటీ సభ్యులు,రైతులు పాల్గొన్నారు

# టిడిపి సభ్యత్వ నమోదు

*మోతె.. నవంబర్ 9, ప్రభాత వార్త.*

.మోతె: మండలం పరిధిలోని నాగయ్య గూడెం గ్రామంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి కోడే వాసు ఆధ్వర్యంలో శనివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కోదాడ నియోజకవర్గ సభ్యత నమోదు హడక్ కమిటీ సభ్యులు ముత్తినేని సైదేశ్వర రావు, బయ్య నారాయణ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పార్టీ కార్యకర్తలు ,అభిమానులు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలన్నారు. రూ.100 లతో టిడిపి పార్టీ సభ్యత్వం చేసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమాను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంటు మాజీ కార్యదర్శి కొల్లు



నర్సయ్య,చిలుకూరు మండల మాజీ అధ్యక్షుడు సాతులూరు గురవయ్య. మాజీ ఎంపీటీసీ కొండా వెంకట నరసయ్య .కోదాడ టౌన్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఉప్పు గండ్ల శ్రీనివాసరావు, కొత్త నరేష్ రెడ్డి మోతే గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు అండెం సైదులు, జాన్మియా ,ఎండి జానీ మియా ,చింతా రవి, బుర్రాజు ఎల్లయ్య, బుర్రాజు వెంకన్న ,బుర్రాజు గణేష్ . కొత్త హనుమరెడ్డి, తురక విజయ,చింతా నవ్య,తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటా సోషల్ ఎకనామిక్ సర్వే ప్రారంభం

*తిరుమలగిరి నవంబర్ 9 ప్రభాతవా ర్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబడుచున్న సోషల్ ఎకనామిక్ సర్వే తిరుమలగిరి పట్టణ పరిధి లో 2011 సెన్సెస్ ప్రకారం 37 ఎన్యుమరేటర్ బ్లాక్ లకు గాను అప్పటి కుటుంబాల సంఖ్య 4616 ఉండగా, ప్రస్తుతం హౌస్ లిస్టింగ్ సర్వే పూర్తి అయినందున పట్టణ పరిధిలో మొత్తం 6236 కుటుంబాలను గుర్తించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు తెలిపారు జిల్లాకలెక్టర్ ఆదేశానుసారము వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్నటువంటి 51 మంది ఉద్యోగులను ఎన్యుమరేటర్లుగా విధులు కేటాయించి, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్స్ కి ఒక సూపర్వైజర్ చొప్పున 5 గురు సూపర్వైజర్స్ ని నియమించి శనివారం స్థానిక పట్టణ పరిధిలో అన్ని వార్డులలో సోషల్ ఎకనామిక్ సర్వే చేపట్టినట్లు ఆయన తెలిపారు ఇట్టి సర్వే లో మున్సిపల్ వార్డ్ అ ధికారులు, బిల్లు కలెక్టర్లు, టీచర్స్ , అంగన్వాడీ టీచర్స్ , మరియు మెప్మా ఆర్పీలు పాల్గొనినారు ఆయన తెలిపారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

*మోతె.. నవంబర్ 9, ప్రభాత వార్త.*

.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.శనివారం మోతె మండల కేంద్రంలో శ్రీ శక్తి భవన్ లో ఎన్యుమరేటర్ల కు మార్గదర్శకాల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మోతె మండలంలో శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు విజిట్ చేశారు. ప్రభుత్వం నిర్దారించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వం నిర్దారించిన 56 అంశాలను కూలంకుశంగా పరిశీలించి సర్వే చేపట్టాలన్నారు. స్టార్ మార్కు ఉన్న దగ్గర కోడ్ నెంబర్లు రాయాలన్నారు. ఈ సర్వేలో 80శాతం కోడ్ నెంబర్లు, 20 శాతం రాత పని ఉంటుందన్నారు. సర్వే చేస్తున్న క్రమంలో ఎవరు ఫోటోలు తీసుకోవడం నిషేదమన్నారు. అనంతరం తహశీల్దార్ సంఘమిత్ర మాట్లాడుతూ ప్రతి ఎన్యుమరేటర్ రోజు వారిగా చేసిన సర్వే రిపోర్టు ను సూపర్వైజర్ లకు అందజేయాలన్నారు. మండలంలో 95 మంది ఎన్యుమరెటర్లు, 9 మంది సూపర్వైజర్ లు ఉన్నారని వారికి సర్వే కి సంబంధించిన పత్రాలను అందించినట్లు తెలిపారు , అనంతరం మోతె మండల కేంద్రంతో పాటు హుస్సేనాబాద్ గ్రామాల్లో జరుగుతున్న సర్వేను విజిట్ చేశారు 2011 సెన్సెస్ ప్రకారం మండలం లో కుటుంబాల సంఖ్య 11674 ఉండగా, ప్రస్తుత హౌస్ లిస్టింగ్ సర్వే ప్రకారం కుటుంబాల సంఖ్య 14,652 ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సీతారాం నాయక్, మాస్టర్ ట్రైనర్స్, ఆర్ ఐ లు, అంగన్వాడి టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,తదితరులు పాల్గొన్నారు



### కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఆశయాలను సాధించాలి

..ఆలేరు నవంబర్ 9 (ప్రభాతవార్త

. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఆశయాలను సాధించాలని సిపిఐ ఎంఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి ప్రసాద్ అన్న , తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40 వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని, శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక వై ఎస్ ఎన్ గార్డెన్ లో అమరవీరుల సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు వినాయక్ రెడ్డి ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మోదెం మల్లేష్, అరుణోదయ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కురుమిళ్ళ



బాబు, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు బొలుగూరి కిరణ్ కుమార్, రాష్ట్ర నాయకులు పగిడి బాబండ్ల రవీందర్, అరుణోదయ కళాకారులు రామచందర్, అంజి బాబు, గద్దం మంకయ్య, ఐలయ్య, పల్లెబోయిన స్వామి, మహిళా సంఘం నాయకురాలు కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

### ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ గా డాక్టర్ ప్రభాకర్ ఎన్నిక..

...ఆలేరు నవంబర్ 9 (ప్రభాతవార్త

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షునిగా ఆలేరు పట్టణ కేంద్రాన్ని చెందిన డాక్టర్ ప్రభాకర్ ఎన్నికైనారు ఈ సందర్భంగా భువనగిరి జిల్లాకు చెందిన ప్రముఖ వైద్యులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళీ ప్రసాద్, స్టేట్ ఎలక్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ కిషన్ ,స్టేట్ సెక్రెటరీ డాక్టర్ అశోక్ ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇందిరా, సెక్రటరీ డాక్టర్ కృష్ణ చైతన్య , జైంట్ సెక్రటరీ డాక్టర్ రాజకుమార్, కోశాధికారి డాక్టర్ కిరణ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్



డాక్టర్ సుమంత్, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, డాక్టర్ మోహన్ ,డాక్టర్ విజయ భార్గవ్, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ కళ్యాణ్ ,డాక్టర్ కరణ్ డాక్టర్, డాక్టర్ దివిజ, డాక్టర్ ప్రశాంతి ,డాక్టర్ అనిల్ రెడ్డి ,డాక్టర్ పాండు, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సురేష్, డాక్టర్ మధు, పాల్గొన్నారు

# విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




తుర్కపల్లి, నవంబర్ 9 (ప్రభాతవార్త

విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో తీన్మార్ మల్లన్న సౌజన్యంతో మాదాపూర్ దెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 68వ రాష్ట్ర పాఠశాల స్థాయి కమిటీ 2024 సంవత్సర క్రీడోత్స వాలను శనివారం ముగిసాయి. అండర్ 14 బాలుర విభాగంలో మొదటి బహుమతి ఖమ్మం, రెండవ బహుమతి నల్లగొండ, మూడవ బహుమతి రంగారెడ్డి ,అండర్ 14 బాలికల విభాగంలో నల్లగొండ మొదటి బహుమతి, ఖమ్మం రెండవ బహుమతి, రంగారెడ్డి మూడో బహుమతి, అండర్ 17 బాలుర విభాగంలో వరంగల్ మొదటి బహుమతి ,రంగారెడ్డి రెండవ బహుమతి, నల్లగొండ మూడో బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న గెలుపొందిన జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపండు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు ,మాజీ వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యాట పెంటయ్య, మాజీ ఉపసర్పంచ్ సీతరాజు, సీనియర్ నాయకులు సుంకరి శెట్టయ్య , ఎంఈఓ మాలతి, కార్యనిర్వాకులు విజయ్ కుమార్, గ్రామ వాలంటీర్స్ గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వైద్య సిబ్బంది ఆర్థిక సాయం

మోటకొండూర్ (ప్రభాతవార్త నవంబర్ 9

మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నాంచారి పేట గ్రామంలోని ఉపకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న రెండవ ఎ ఎన్ ఎం నిర్మల భర్త శ్రీనివాస్ కు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు మ్యాక్స్ కేర్, ఏకశిలా హాస్పిటల్ హనుమకొండలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే ఉన్న నిర్మల కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించి మోటకొండూరు పి హెచ్ సి వైద్య, సిబ్బంది ఆపదలో ఉన్న సహ ఉద్యోగికి గూగుల్ పే ఫోన్ పే ద్వారా 20వేల రూపాయలను అందించారు 9908232012 నెంబర్ కు ఇంకెవరైనా దాతలు తమ సహాయ సహ కారాన్ని అందించాలని కోరారు.సహకారం అందించిన వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి విజయ్, హెచ్ ఇ ఓ నరసింహ కు ధన్యవాదాలు తెలిపారు

### తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షునిగా పాసికంటి శ్రీనివాస్ ఎన్నిక..



ఆలేరు నవంబర్ 9 (ప్రభాతవార్త

తెలంగాణ చేనేత ఐక్యవేదిక నూతన రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆలేరు మున్సిపాలిటీ 8వ వార్డు భరత్ నగర్ కు చెందిన పాసికంటి శ్రీనివాసు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యుడు జింకల రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో హర్షాన్ని వ్యక్తం చేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మరిగాడి వెంకటేష్ గౌడ్, దాసి సంతోష్ నేత, పంతం కృష్ణ, పత్తి వెంకటేష్ ,బోడపట్ల రాజశేఖర్ ,బోడ పట్ల సిద్ధులు, నార నవీన్ ,కెంగార్ల సాయి, మనీ, తదితరులు పాల్గొన్నారు

# రాజపేట గురుకుల పాఠశాల

### రేపటినుండి రాజాపేట లో జోనల్ లెవెల్ క్రీడలు

రాజాపేట, నవంబర్ 9 (ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ఈనెల 11వ తేది నుండి 14వ తేది వరకు జోనల్ లెవెల్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని జోనల్ ఆఫీసర్ సంధ్యారాణి, ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు. వివరాలు చెబుతూ అండర్14, అండర్17, అండర్19 విభాగాల్లో నిర్వహించే 9 రకాల క్రీడా పోటీల్లో 13 పాఠశాలల నుండి 1,105 మంది విద్యార్థులు పాల్గొంటారని జోనల్ ఆఫీసర్ ఎస్. విద్యారాణి, ప్రిన్సిపాల్ పి. సుధాకర్,క్రీడా సమన్వయకర్త జి. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ బి. రాజు లు తెలిపారు

### మహిళలహక్కులనుసాధించుకోవాలి

చిలుకూరు, నవంబర్ 9 (ప్రభాతవార్త :

మహిళా సంఘాల్లో చేరి వారి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో పోరాటాలు చేసి వారి హక్కులను సాధించుకోవటానికి మహిళలు కృషి చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని బేతవోలు గ్రామం లో జాతీయ మహిళా సమా ఖ్య



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. చట్టసభల్లో అనేక పోరాటాలు చేసి మహిళా హక్కులను సాధించుకున్నప్పటికీ నేటి పాలకులు అమలు చేయడంలో విఫలమైనారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యదర్శి సాతులూరి అలివేలు, మహిళా సమాఖ్య నాయకురాలు అపరాదం, నాగేంద్రమ్మ, పార్టీ కార్యదర్శి పొరండ్ల మట్టయ్య, పెద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు




## 15న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం

తుర్కపల్లి, నవంబర్ 9 (ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని ఈనెల 15వ తేదీన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ సభ్యులు కోరారు. శనివారం వాసాలమర్రి గ్రామంలో కళ్యాణమహోత్సవ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన హనుమాన్ చందనం, 15వ తేదీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

### అన్ని ఆలయాల్లో పూజల కొనసాగింపే లక్ష్యం

రాజాపేట, నవంబర్ 9 (ప్రభాతవార్త

పూజకు నోచుకోని అన్ని ఆలయాలలో పూర్వ వైభవం కోసం కృషి చేసే కార్యక్రమంలో భాగంగా పూజా సామాగ్రిని అందజేస్తున్నట్లు దానధర్మ ట్రస్ట్ సభ్యులు చెప్పారు. శుక్రవారం రాజాపేట మండలం నమిల గ్రామంలో దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో



పూజకు నోచుకొని అతి పురాతన మహిమాన్విత ఆలయాలకు పూజా సామాగ్రి అందించే కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడారు. కార్తీక మాసం సందర్భంగా ధూప దీప నైవేద్యం కోసం మాతమ్మ, నల్ల పోచమ్మ, దుర్గమ్మ కట్ట, మైసమ్మ, పెద్దమ్మ,గడి మైసమ్మ, హనుమాన్, కంఠమహేశ్వర ఆలయాలకు పూజా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, పోచంగల్ల అశోక్, ఇంద్రపాల రవి, పోచంగల్ల బాబు, మార్కశివ, భాషమైన సంపత్, డొంకన సంపత్, వరిమడ్ల రాజు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# ఇంటింటా భగవన్నామస్మరణం చేయాలి

రాజాపేట, నవంబర్ 9 (ప్రభాతవార్త

రాబోయే కార్తీక శుద్ధ ఏకాదశి పరమ పవిత్రమైనదని ఆరోజు ప్రతి ఇంట్లో గంటపాటు భగవన్నామ స్మరణ చేయాలని మర్యుకు ఆశ్రమ నిర్వాహకులు, అర్చక స్వాములు అదరాసుపల్లి శ్రీధర శర్మ తెలిపారు. శనివారం ఆయన రాజపేట విలేకరులకు వివరాలు చెప్పారు. ఆషాఢశుద్ధ ఏకాదశి రోజు యోగ నిద్రకు ఉపక్రమించిన శ్రీమహావిష్ణువును మునులు మహర్షులు బ్రహ్మాది దేవతలందరూ భజనలు కీర్తన ద్వారా మేల్కొల్పే రోజే కార్తీక శుద్ధ ఏకాదశి ఉత్థన ఏకాదశిగా పిలవబడే ఆ రోజు చేసేటువంటి పూజలు భజనలు జప,తపాలు విశేషమైన ఫలితాన్ని ఇస్తాయన్నారు. లోక కళ్యాణార్థం శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించి శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా "ఇంటింటా భగవన్నామం మన ఇంట భగవన్నామము" అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. శ్రీ పాండురంగాశ్రమము ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా కార్తీక శుద్ధ ఏకాదశి, ఈనెల 12వ, తేది మంగళవారం రోజు ప్రతి ఇంటిలో దేవుడి పటం ముందు దీపం వెలిగించి రాత్రి 7గం" 30 నిమిషాల నుండి 8గం":30 వరకు ఒక గంట సేపు ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యులందరూ కలసి సామూహికంగా హరే రామనామ భజన చేసి విశేషమైన ఫలితాన్ని పొందాలని ఆశ్రమ నిర్వాహకులు తెలియజేశారు. అదేవిధంగా ఈ భజనను ఒక నిమిషం వీడియో తీసి పాండురంగాశ్రమ వాట్సాప్ గ్రూపులో పంపాలని వారు సూచించారు. ఆశ్రమ భక్తులందరూ ఈ నామ సంకీర్తనలో పాల్గొనాలని కోరారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలి

**- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సోషల్ మీడియా, ప్రచార కార్యక్రమాల దా ్వరా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ ఆధ ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర ఐఎన్‌టియుసి విభాగ సోషల్ మీడియా కన్వీనర్ రంగు ఉపేందర్, ఇతర కాంగ్రెస్ నాయకులు హైద్రాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన సందర్భం గా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు గడప గడపకు



తీసుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో పెద్దపూర బ్రహ్మయ్య, మహ్మద్ భాయ్, నర్సింహారెడ్డి, హమీద్ భాయ్, సుంకిశాల వెంకన్న, నాంపల్లి శ్రీనివాసులు హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సాముల శివారెడ్డి తదితరులున్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే శ్రద్ధతో, ఓపికతో నిర్వహించాలి

*మేళ్లచెరువు నవంబర్ 9 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకు ంటతండా, మంగలికుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండాలలో శనివారం సామాజిక, ఆర్థి క, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు నమోదు చేసే సమ గ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్య క్రమాలను తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు శ్రద్ధగా, ఓపికగా సర్వే నిర్వహించాలని, 75 ప్రశ్నలకు సంబంధించిన జవాబులు తప్పులు లేకుండా, పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని కోరారు. మండల ప్రజలంతా సర్వేకు సహకరించాలని, నిజమైన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సర్వే సూ పర్‌వైజర్లు కాకుమాను వెంకటరెడ్డి, మహ్మద్ మోసిన్‌బాబా, కనె ్నకంటి శైలజ, దేవిశెట్టి రమణ, చింతలచెరువు గోపి, పొనగండ్ల నారపురెడ్డి,



హబీబున్నీసా, రామిశెట్టి శ్రీనివాస్, చలికంటి నరేష్, హసావత్ సుశీల, గ్రామపంచాయితీల కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవా రెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, బానోతు సునీత, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, శ్యాంకుమార్, గోరుగంటి దీపి ్త, చక్కెర రాజశేఖరరెడ్డితోపాటు 96 మంది ఎను ్యమరేటర్లు, అన్ని గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా కార్తీక దీపోత్సవములు

*మేళ్లచెరువు నవంబర్ 9 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స ములు, దీప ప్రార్ధనలు, ఆకాశ దీపోత్స వములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రస ాదాచార్యులు, మోహనకృష్ణమాచా ర్యులు, భానుకిరణ్‌శర ్మ, నల్లాన్ చక్రవ ర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట ్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోప ాలం, స్వర్ణ యా జి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*నేరేడుచర్ల నవంబర్ 9 (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బి ఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పల్లె పంగ నాగరాజు డిమాండ్ చేశారు ఆయన శనివారంనేరేడుచర్ల లో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యాలయం లో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన, సోషల్ మీడియా విభాగం సభ్యులతోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అమలైన హామీలు ప్రతి ఇంటికీ చేరి ప్రజల మదిలో చెరగని ముద్ర వేసి, చరిత్ర మరవని తెలంగాణ రాష్ట్రంగా కెసిఆర్ ప్ర భ ు త్వం నిలిచిపోయిందని అన్నారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహా రావు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ యల్. నాగార్జున, నియోజకవర్గ ఎస్ టి సెల్ అధ్యక్షులు లావుడ్య శ్రీను నాయక్, జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగ శేఖర్, నాగులవంచ వాసు, కొత్త నాగయ్య, గరిడేపల్లి మండల సోషల్ మీడియా కార్యదర్శి తెల్లబాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్తంగా జనగణన లో కులగణన చేపట్టాలి

*గరిడేపల్లి నవంబర్ 9,*

ప్రభాతవా మరికొద్ది నెలల్లో కేంద్రం చేపట్టబోయే జనగణనలో కుల గణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఆరోపించారు. కులగణన చేయాలని అనేక సంవత్స రాలుగా బీసీ సంఘాలు దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. దేశ జనాభాలో సుమారు 70 కోట్లకు పైగా బీసీలు ఉన్నారని వారికోసం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఏర్పాటు చేయాలని బీసీ సంఘాలు స్వయంగా ప్రధానమంత్రి కి వినతిపత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని ప్రైవేటు రంగంలో కూడా బీసీ ఎస్టీ ఎస్సీలకు రిజర్వేషన్ పెట్టాలని కోరారు .రాజ్యాధికారంలో బీసీలకు 50 వాటా ఇవ్వాలని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బిల్లు ఒక్కరోజులోనే ఆగమేఘాల మీద ప్రవేశపెట్టారని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పట్ల ప్రధానమంత్రి తో పాటు కేంద్ర మంత్రులు మోనం విడి బీసీ జాతికి క్షమాపణ చెప్పి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ కులాల వారికి చేపలు, గొర్రెలు, పందులు ఇచ్చి బీసీ జాతిని పాలకులు అవమానిస్తున్నారని దేశ జనాభాలో 56 ఉన్న బీసీలు చట్టసభల్లో కేవలం 14 శాతం మాత్రమే ఉన్నారన్నారు. దేశంలోని 16 రాష్ట్రాల్లో ఒక్క బీసీ కూడా పార్లమెంటు సభ్యుడు కాలేకపోయారని 545 మంది పార్లమెంటు సభ్యులు ఉంటే కేవలం 96 మంది మాత్రమే బీసీ పార్లమెంటు సభ్యులు ఉన్నారని తెలిపారు. కేంద్రవిద్యా ఉద్యోగ రిజర్వేషన్లు 20 నుంచి 50 శాతానికి పంచాయితీ రాజ్ వ్యవస్థలో 22 శాతం నుంచి తొలగించాలని కోరారు

హుజూర్ నగర్ వార్త

# మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉర్దూ దివస్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో జా తీయ ఉర్దూ దినోత్స వం కార్య క్రమం సందర్భంగా ఉపాద ్యా యయులు, విద్యార్థులు ఉర్దూ దివ స్‌ను నిర్వ హ ించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేకంగా ఉర్దూ దివస్ గొప్పతనాన్ని తెలియజేసే విధంగా విద్యార్థినిలు మానవహారం ఏర్పడి ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రహనాబేగం, ఉపాధ్యాయినిలు ఫర్హత్, సబిత, నస్రత్, విద్యార్థినిలు పాల్గొ న్నారు.



# నాణ్యతలేని చేప పిల్లల పంపిణీ

*నేరేడుచర్ల నవంబర్ 9(ప్రభాతవార్త)..*

రాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా మత్స్యశాఖసొసైటీలనుప్రోత్స హించేందుకు పంపిణీ చేస్తున్నఉచిత చేప పిల్లలను కాంట్రాక్టర్ నాణ్యత లేని చేప పిల్లలు పంపిణీ చేస్తూన్నారని సూర్యాపేట జిల్లా మత్స్య సహకార సంఘం ప్రమోటర్ పేర బోయిన వీరయ్య ఆరోపించారు. శనివారం నేరేడుచర్ల లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యశాఖను బలోపేతం చేసేందుకు నాణ్యమైన ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయాలని కాంట్రాక్టర్లకు అప్పగించగా అప్పుడే పుట్టిన చిన్న పిల్లలను అందిస్తూ, నిబంధనల ప్రకారం ఇవ్వాల్సి న చేప పిల్లలు ఇవ్వకుండా నాణ్యతలేని పిల్లలను అందిస్తున్నారని, పదివేల పిల్లలకు కేవలం 1000 పిల్లలని అందిస్తూ, రాత్రి వస్తున్నామని చెప్పి ఉదయమే హడావిడిగా పంపిణీ చేస్తూ మత్స్య సహకార సంఘాలను మోసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు, హడావిడిగా పంపిణీ చేసే నాణ్యతలేని చేప పిల్లలు ఎవరు తొందరపడి తీసుకోవద్దని మత్స్య సహకార సంఘాలకు సూచించారు. ప్రతి సొసైటీ సభ్యులు పిల్లలను తీసుకునేటప్పుడు మనకు ఇచ్చిన ఇండెంట్ లో ఉన్న సైజు, ఉన్న రకాలు, ఉన్న సంఖ్యలను సరిపోతేనే తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖలను కోరారు. ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని లేదంటే జిల్లా స్థాయిలో మత్స్య కార సొసైటీల సభ్యులచే రాష్ట్రస్థాయి అధికారులకు, జిల్లా మంత్రికి ,ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు



# సమగ్ర సర్వేను పకడ్బందీగా చేయాలి..

*నేరేడుచర్ల, నవంబర్9( ప్రభాతవార్త ):*

సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా చేయాలని నేరేడుచర్ల తాసీల్దార్ సురగి సైదులు అన్నారు. శనివారం మండంలోని జగన్నాతండా చేపట్టిన ఇంటింటా సర్వేను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ. నేరేడుచర్ల మండలంలో 19 గ్రామ పంచాయతీల గాను 7220 గృహాలకు 61 మంది ఎన్యుమారేటర్లు7 గురు సూపర్ వైజార్ లతొ నేటి నుండి సర్వేను ప్రారంభించినట్లు తెలిపారు, ప్రజల జీవనప్రమాణాలుమెరుగుపరిచేందుకు సమగ్ర కుటుంబ సర్వే ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే సేర్వే సిబ్బందికి స్టేషనరీ పంపిణీ చేశామని ఉదయం 8 గంటల నుంచే గ్రామాల్లో సిబ్బంది సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. కేవలం ప్రభుత్వం అందించిన ఫారాల్లో మాత్రమే వివరాలు నమోదు చేయాలని ఎలాంటి డూప్లికేట ఫారాలకు అనుమతి లేదన్నారు. ప్రతి రోజు 20 ఇళ్లు సర్వే చేయాలని, ఎన్యుమరేషణ్ బ్లాక్ లో 175 కంటే ఎక్కవ గృహాలు ఉంటే బై నంబర్లు ఇవాలని సూచించారు. సిబ్బందికి ఎలాంటి మినహాయింపు లేదని అందరూ విధులకు హాజరుకావాలన్నారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ అబ్బాస్, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు



# కేసీఆర్ ను దూషించడం రేవంత్ నీచ సంస్కృతికి నిదర్శనం

**సూర్యాపేట, నవంబర్ 9 ప్రభాతవార్త :**

మూసీ పర్యటనలో భాగంగా సంఘం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులపై నోరు పారేసుకోవడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా నిరసిస్తూ శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ముక్యమంత్రి రేవంత్రెడ్డి నేడు అనుభవిస్తున్న పదవి కేసీఆర్ తెచ్చినదే అన్నారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకొని, సాధించుకున్న తెలంగాణాను సుభిక్షంగా ఉంచిన కేసీఆర్ పై దుర్భాషలాడడం రేవంత్ రెడ్డి నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. దొంగ రేవంత్రెడ్డి 420హామీలు ఇచ్చి అమలు చేయడం చేతకాక డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నాడన్నారు. మూసీని బాగు చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు అడ్డు పడుతున్నారనడం సిగ్గు చేటన్నారు. మూసీని కలుషితం చేసి మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీనే అనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లు, పత్తి కొనడం లేదని రైతుబంధు ఊసు లేదన్నారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్రెడ్డిపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని ప్రజల చేతుల్లో



చెప్పు దెబ్బలు తప్పవన్నారు. రేవంత్రెడ్డి కేసీఆర్ వద్దకు వెళ్ళి క్షమాపణ చెబితేనే ప్రజలు క్షమిస్తారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలని లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, పట్టణ పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, పెన్పహాడ్, ఆత్మకూర్.ఎస్ మండల పార్టీల అధ్యక్షులు తూడి నర్సింహ్మారావు, దొంగరి యుగందర్, నాయకులు బత్తుల రమేష్, ఆకుల లవకుశ, గండూరి కృపాకర్, బత్తుల జాని, ఎస్.కె.రఫీ, చింతలపాటి మధు, చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, గుడిసె శేకర్, రఫీ, బత్తుల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రక్తదానం మనిషికి పునర్జన్మనిస్తుందిసూర్యాపేట

### డిఎస్పి రవి..

**.సూర్యాపేట నవంబర్ 09 ప్రభాతవార్త:**

రక్తం దానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణం పోసి పునర్జన్మ ఇచ్చిన వారవుతారనీ సూర్యాపేట డిఎస్పి రవి అన్నారు. శనివారం మండల పరిధిలోని గట్టికల్లు గ్రామంలో మద్యపాన నిషేధ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తం అందక ప్రతి రోజూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని యువకులు రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా గట్టిగల్లులో మద్యపానంనిషేధం ప్రారంభించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. రాజకీయాలకతీతంగా అ ఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ మద్యపాన నిషేధం బాటలో పరిసర గ్రామాలు నడుస్తున్నాయి అన్నారు. ఆత్మకూరు మండలం అంటేనే న్యాయ పోరాటంలో చైతన్యవంతమైనదని అన్యాయం ఎక్కడ జరిగిన న్యాయ పోరాటం చేయడంలో ఆత్మకూరు గ్రామాల ప్రజలు ముందుంటారని అన్నారు. మద్యనిషేధ కారణంగా గ్రామంలో ప్రజల ముఖాల్లో ఆనందం కనిపిస్తుంది అన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా సంతోషంగా కనిపిస్తున్నారని వారి ఆనందాన్ని చూస్తే మద్య నిషేధం పక్కగా



అమలవుతుందని తెలుస్తుందన్నారు. యువకులు ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి ఐకమత్యాన్ని చాటాలన్నారు. సంస్థాపక గ్రామంగా ఉన్న గట్టికల్ ను రాబోయే ఎన్నికలలో శాంతి యుత గ్రామంగాచేస్తామన్నారు. మద్యపానం దిశగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్న యువకులను సందర్భంగా అభినందించారు. అనంతరం గ్రామ యువజన సంఘాల యువకులు రక్తదానాన్ని చేశారు. గ్రామ మద్యపాణ శాఖ కమిటీ యువజనన సంఘాలు డి.ఎస్.పి రవి చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నాయకులు బైరు వెంకన్నగౌడ్ ,స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత భూపతి రాములును, సొంత ఖర్చులతోగ్ర్రామలో ని రోడ్లను మరమ్మతు చేసిన సంధ్యాల నాగార్జునను డిఎస్పి రవి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ బాధ్యులు దండా వెంకటరెడ్డి దొంతగాని కరుణాకర్ గౌడ్ గంపల కృపాకర్ గూగుల్ గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు చేసుకోవాలి

**సూర్యాపేట నవంబర్09 ప్రభాతవార్త :**

పట్టణ పరిధిలోని 44వ వార్డు లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ రాంబాబు.పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లు చిరునామా మార్పు, జాబితా లో ఇంటి పేరు, ఇతర సవరణ లు మరియు 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటరు గా నమోదు చేసుకోవచ్చుని తెలిపారు, ఈ సందర్బంగా స్థానిక వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుచూ , నవంబర్ 9 మరియు 10 తారీకు లలో స్థానిక సిద్ధార్ధ స్కూల్ యందు బ్ల్ లు అందుబాటులో ఉంటారని,ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన ఇట్టి అవకాశాన్ని వార్డు ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు..



ఇంకా ఇట్టి కార్యక్రమం లో శిదీవీ వేణుమాధవ్, లీశివీ శ్రీనివాస్ రెడ్డి,శ్రీ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ కపిల్బ్ల లు పద్మ, శ్యామల మరియు వార్డు ప్రతినిధులు ఇస్రర్ భాయ్, నరేంద్రుని శ్రీధర్, మన్సూర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు

## చౌటుప్పల్ వార్త



## పిడిఎస్ బియ్యం పట్టివే

**తమద్దిరాల నవంబర్ 9:**

మండల పరిధిలోని కుక్కడం గ్రామ శివారు లో పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన చిర్ర రవి అనే అతను పేదలకు పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు అమ్ముకొని లబ్ధి పొందేదు కు బైకుపై రెండు బ్యాగుల ల లో అక్రమంగా రవాణా చేస్తున్న ఒక క్వింటా బియ్యాన్ని తీసుకొని వెళ్తుండగా సమాచారం మేరకు అతని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరన్న తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు

## ఎస్సీ ఎస్టీ కేసు పై డిఎస్పి విచారణ

**మద్దిరాల నవంబర్ 9 :**



మండల పరిధిలోని, చిననేమిల గ్రామంలోని సుంచు విజయ్ తండ్రి ఆవిలయ్య పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మీద రిజిస్టర్ అయిన ఎస్సీ ఎస్టీ కేసు విషయం లో శనివారం సూర్యపేట్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, జి రవి కుమార్ సంఘటన స్థలంను సందర్శించి సాక్షులను విచారించనైనది

## అయ్యప్ప భక్తులకు పుల్లూరు ఉపేందర్ గురుస్వామి అన్న ప్రసాదం

**రాజాపేట, నవంబర్ 9 ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రానికి చెందిన ఎస్ వి బిల్డర్స్, డెవలపర్స్ ఎండి, గురు స్వామి పుల్లూరు ఉపేందర్ 41 రోజులపాటు మాలాధారణ భక్తులకు అన్నప్రసాద0 అందించే కార్యక్రమంలో భాగంగా శనివారం 12వ, రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 300 మంది అయ్యప్ప మాలాధారణ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్టోబర్ 28న, సైదాబాద్ లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు, డిసెంబర్ 8వ, తేదీన కార్యక్రమం ముగించనున్నట్లు పుల్లూరు ఉపేందర్ స్వామి చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల పలువురు ఉపేందర్ స్వామిని అభినందించారు

# రాజకీయాల్లో గొల్ల కురుమలకు సముచిత స్థానం దక్కాలి

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**భువనగిరి నవంబర్ 9 ప్రభాతవార్త :**

గొల్ల, కురుమలకు జనాభా పాతిపదికనరాజకీయాల్లో స్థానంద క్కాలని,ఐకమత్యంతోకలిసికట్టుగా ఉండి మన హక్కులను సాధించుకుంద ాంమని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు . భువనగిరి పట్టణ కేంద్రంలోని సాయిబాబా గుడి నుండి ర్యాలీ నిర్వహించి వినాయక చౌరస్తాలో జిల్లా అధ్యక్షుడు పుట్టా వీరేష్ అధ్యక్షతన శ్రీ కృష్ణ యాదవ సంఘము ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన సదర్ సమ్మేళన ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా పాల్గొనిమాట్లాడారు.ఈ గొల్ల కురుమలు అంటే ఆత్మవిశ్వాసానికి ప్రతీక, కష్టాన్ని నమ్ముకుని ఎండనక వాననక అందరితో కలిసి ఉండి జీవిస్తున్నమన్నారు. యాదవులు రాజకీయ హక్కుల కోసం కొట్లాడే సమయం ఆసన్నమైందన్నారు.సదరు సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,అంజన్ కుమార్ యాదవ్,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లు మాట్లాడుతూ నమ్ముకున్న సిద్ధాంతాల కోసం ముందుండి పోరాడేది గొల్ల కురుమలేనన్నారు. బీసీల్లో అత్యధిక జనాభా కలిగిన గొల్ల కురుమలు ఒక వేదిక పైకి వచ్చి ఉద్యమిస్తే తప్ప నేడు రాజకీయాల్లో ప్రాతినిధ్యం లభించలేని దుస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు . రాజకీయంగా ఈ చేత బిడ్డలను ఎదగకుండా తొక్కిపెట్టే కుట్రలు చాలా జరుగుతాయని, వాటిని తిప్పి కొట్టేందుకు సమయం వచ్చినప్పుడు మన అస్త్రం ఉపయోగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ,నాయకులు తొట్ల స్వామి యాదవ్, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్ కౌన్సిలర్ వడిచర్ల కృష్ణ యాదవ్, నరాల రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు



# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, నవంబర్ 9 ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభలు డిసెంబర్ 15,16,17 తేదీల్లో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జరిగిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 15న వేలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో జిల్లా వ్యాప_ంగా ఉన్న ఉద్యమ కారులకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలన్నారు. ఆహ్వాన సంఘం గౌరవ అధయ క్షులుగా చేరుపల్లి సీతారాములు, అధ్యక్షులుగా జూలకంటి రంగారెడ్డి, ప్రధాన




కార్యదర్శిగా ఎండి.జహాంగీర్, కోశాధికారిగా బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, ప్రచార కార్యదర్శులుగా గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యవర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజుగౌడ్, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్‌రెడ్డి, సిర్పంగి స్వామి, దోడ యాదిరెడ్డి, చీరిక సంజీవరెడ్డి, ఎండి.ఖయ్యూం పాషా, శ్రీనివాస్, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లుల కోసం మంత్రి పొన్నంను కలిసిన సర్పంచుల ఫోరం

**సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 9 ప్రభాతవార్త**

గత గ్రామ పంచాయతీ పాలకవర్గ సమయంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ బిసి సంక్షేమ, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శనివారం సర్పంచుల ఫోరం రాష్ట్ర జెఎసి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు గత పాలకవర్గ సమయంలో గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించిన బిల్లులను తమకు ఇప్పటి వరకు మంజూరు చేయలేదన్నారు. వెంటనే ఈ విషయంపై స్పందించి డిసెంబర్ నెలాఖరు నాటికి బిల్లులను తమకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచుల ఫోరం రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్యగౌడ్ మంత్రిని కోరారు. లేని పక్షంలో జనవరి 1 తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కారా ్యచరణ ప్రకటించి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు.

# దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే వేముల వీరేశం

**కేతేపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన అడ్వకేట్ బొబ్బలి నర్సింహారెడ్డి సరోజని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఏఐటియుసి జిల్లా రాజకీయ శిక్షణా తరగతుల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**చౌటుప్పల్, నవంబర్ 9 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్‌లో ఈ నెల 12న ఏఐటియుసి జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో కార్మికులు తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్ కోరారు. ఈ మేరకు రాజకీయ శిక్షణా తరగతుల వాల్ పోస్టర్లు, కరపత్రాలను శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి కార్మికుల విరోచిత పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నేడు బిజెపి ప్రభుత్వం హరించి వేస్తుందన్నారు. సంఘటితమై కార్మికుల హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు టంగుటూరి రాములు, ఎస్ఎ.రహమాన్, ఉడత రామలింగం, ఆరుట్ల నరేష్, బోదుల యాదయ్య, కొరగోని ఈశ్వర , కొరగోని స్వామి, పాపగళ్ల లింగస్వామి, కె.నర్సింహా, కె.ముత్తయ్య, ఎ.బాబు, కొండె అయిలయ్య, ఎర్ర అర్జున్, ఎర్ర ధనమ్మ, ఇరిగి సంజీవ, ఎం.మహేష్, సాయిలు తదితరులున్నారు.

# నేటికీ పంపిణీకి నోచుకోని పేదల ఇండ్ల స్థలాలు

**తిరుమలగిరి(సాగర్), 9నవంబర్ ,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొంపల్లి,సిల్గాపురం గ్రామాలలో పేదల ఇళ్ల స్థలాల పంపిణీ కొరకు మాజి సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి గతంలో హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణి కొరకు కొనుగోలు చేసిన భూమి నేటికీ పంపిణికీ నోచుకోలేదు.ఆయా గ్రామాలలో ఇళ్ల స్థలాల కోసం పేదలు గడిచిన పది ఏళ్లుగా నిరీక్షిస్తున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి వాటిని శనివారం పరిశీలించి,పేదలకు పంపిణి చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అనిల్‌కుమార్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖం ్యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమావత్ కృష్ణానాయక్,సాగర్ మున్సిపల్ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుముల అంజి,బద్రి నాయక్,గాలి చంద్రకళ,కాశీమల్ల ప్రవీణ ్కుమార్,వెంకటేశ్వర్లు,కెలావత్ రామకృష్ణ,కుర్ర శంకర్‌నాయక్,కోడుమూరి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**కట్టంగూర్,నవంబర్ 9,ప్రభాతవార్త**

మండలంలోని అయిటిపాములలోని పోలింగ్ కేంద్రాలను మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్,ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావులు సందర్శించారు. ఈసందర్భంగా పోలింగ్ కేంద్రంలో అందుబాటులోవున్న బిఎల్‌ఓల నుంచి వివరాలను సేకరించారు.బిఎల్‌ఓల వద్ద ఓటర్ల జాబితాలు ఉన్నాయా,ఫామ్ 6,7,8లు అందుబాటులో ఉన్నాయాలేదా అని పరిశీలించారు. ఈసందర్భంగా తహశీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 9,10తేదీల్లో రెండు రోజులపాటు స్పెషల్ క్యాంపెయిన్‌డే నిర్వహిస్తున్న నేపథ్యంలో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లోగల బిఎల్‌ఓలు ఆదివారం కూడా అందుబాటులో ఉండాలని సూచించారు.ఈసందర్భంగా వారి వెంట డిప్యూటీ తహశీల్దార్ జె.సుకన్య,మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, ఆయా పోలింగ్ కేంద్రాల బిఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వే తీరును పరిశీలించిన తహశీల్దార్ ప్రసాద్

**కట్టంగూర్,నవంబర్ 9,ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ కుల సర్వే జరుగుతున్న తీరును మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ పరిశీలించారు. ఈసందర్భంగా సర్వేలో భాగంగా ఇంటింటికి తిరిగి నియమావళి ప్రకారం వివరాల సేకరణ రాండం పద్దతిలో తనిఖీ చేయడంతోపాటు పలు సలహాలు,సూచనలను తహశీల్దార్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# డిండి మండలంలో కొనసాగుతున్న సర్వే

**డిండి, నవంబర్ 9,ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ కుల సర్వే జరుగుతున్న తీరును డిండి మండల కేంద్రంలో శనివారం మండల తహశీల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. ఈసందర్భంగా సర్వేలో భాగంగా ఇంటింటికి తిరిగి నియమావళి ప్రకారం వివరాల సేకరణ రాండం పద్దతిలో తనిఖీచేయడం తోపాటు పలు సలహాలు,సూచనలను తహశీల్దార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జంగయ్య,అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, లావణ్య, మంగమ్మ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు..మిల్లర్లు ప్రతి క్వింటాకు రూ.2400 చెల్లించాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త

ప్రస్తుత వానకాలం సీజన్‌లో రైతులు పండించిన సన్న ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ప్రతి క్వింటాకు రూ.2400 ధర చెల్లించి కొనుగోలు చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలోజిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, రైస్‌మిల్లర్స్ ప్రతినిధులతో సమావేశమై ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ప్రస్తుత వానకాలంసీజనల్లో అయకట్టు అయకట్టేతర ప్రాంతాల్లో సాగు చేసిన వరి ధాన్యం మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లోని మిల్లులకు రైతులు తరలిస్తున్నందున మిల్లర్స్ విధిగాధాన్యం ట్రాక్టర్లను ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుంటూ రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. జెఎస్అర్ రకం వరి ధాన్యానికి తప్పకుండా రూ.2400లు చెల్లించాలని కోరారు. ధాన్యం కొనుగోళ్లపై సామాజిక ప్రసారమాధ్యమాలలో వస్తున్న వార్తలపై అయన స్పందిస్తూ ఎలాంటి అవకాశం ఇవ్వకుండాప్రతి మిల్లర్ పారదర్శకంగా వ్యవహరించి రైతుల సంక్షేమం దృష్ట్యా పనిచేయాలన్నారు. రైతుల సంక్షేమం కొరకు నియోజకవర్గ పరిధిలో పాక్స్, ఐకెపిల అధ్వర్యంలోఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ప్రభుత్వ నిబంధనాలను పాటించి ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్‌పొందాలన్నారు. రైతులు మద్య దళారులను అశ్రయించకుండా నేరుగా మిల్లు యాజమాన్యాలను సంప్రదించి ధాన్యం విక్రయించాలన్నారు.ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలి: అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. సమీక్షా సమావేశంలోఅయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 82 ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వంప్రకటించిన మద్దతు ధరతో పాటు అదనంగా ప్రతి క్వింటాకు రూ.500లు బోనస్ పొందేందుకు ప్రభుత్వ నిబంధనలు పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిమద్దతు ధరతో పాటు బోనస్ పొందాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 304 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, 14కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లోజమ చేసినట్లు తెలిపారు. 30 రకాల సన్నధాన్యం కొనుగోళ్లతో



పాటు మహేంద్ర చింట్ల రకం ధాన్యం సైతం కొనుగోలు చేస్తారన్నారు. రైతులు ధాన్యం కొనుగోలులో సమస్యలుంటేసంబంధిత అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యాన్ని విక్రయించవద్దన్నారు. రెవిన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలశాఖ,పోలీస్ తదితర శాఖలు సమన్వయ సహకారంతో ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి వెంకటేశ్వర్లు, సివిల్‌సప్లయ్ డిఎం సతీష్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి శ్రవణ్‌కుమార్,ఏడిఎ దేవ్‌సింగ్,రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, జిల్లా నాయకులు బండారు కుశలయ్య, మిర్యాలగూడ మిల్లర్స్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఉపాధ్యక్షులు గంట సంతోష్‌రెడ్డి, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, ప్రముఖ మిల్లర్లు, తహశీల్థార్ హరిబాబు, వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, అర్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలిపకడ్బందీగా సర్వే నిర్వహించాలి

## సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలిపకడ్బందీగా సర్వే నిర్వహించాలి

## సర్వే ను గమనిస్తున్న యావత్తు దేశం సందేహాలను నివృత్తి చేయాలి

## సర్వేలో ఎన్యుమరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

## వీడియో కాన్ఫరెన్స్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ప్రభాతవార్త, సూర్యాపేట



హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని శనివారం నుండిఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కు ల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి



దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతరతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ అందరికీ అందేలా చూడండి

నార్కట్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేరకు రైతులకు రుణమాఫీ అందరికీ అందేలా చూడాలని, అదేవిధంగా నార్కట్‌పల్లి మండల అభివృద్ధికి సహకరించాలని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య కోరారు. శనివారం రాష్ట్ర వ్యవసాయ, సహకార మరియు జౌళిశాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంలను మర్యాద పూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించి మాట్లాడారు.ఆయన వెంట నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి,జెరిపోతుల భరత్, కిట్టు తదితరులు ఉన్నారు.

